


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## కల్తీ మద్యం పాపం జగన్‌రెడ్డిదే..

- వైసీపీ పాలనలో రూ.3500 కోట్ల కుంభకోణం
- నేడు డంప్‌ను పట్టుకుంటే ప్రభుత్వంపై విమర్శలా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం

9



## శ్రీశైలానికి మహర్దశ

- తిరుమల తరహాలో అభివృద్ధికి ప్రణాళికలు
- మాస్టర్‌ప్లాన్‌తో ఆలయ అభివృద్ధి
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు
- రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా అభివృద్ధి
- 2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించేలా కేంద్రానికి విన్నవించాలని నిర్ణయం
- శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సమీక్షలో తన ఆలోచనల్ని పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న ముఖ్యమంత్రి

2

## నకిలీ మద్యాన్ని

# ఉపేక్షించేది లేదు

- ప్రజల ప్రాణాలకు చేటు కల్తీ మద్యంపై ఉక్కుపాదం
- ములకలచెరువు నకిలీ దందా బాధ్యులపై కఠిన చర్యలు
- నిందితులు ఎంతటివారైనా వదలొద్దు
- నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపాలి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

2



### కల్తీ మద్యం కేసులో ఆరోపణలు

## టీడీపీ నేతల సస్పెన్షన్

కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని నిర్ణయించినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పల్లా తెలిపారు.

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా..

## నేడు స్వచ్ఛతా అవార్డులు

- 21 కేటగిరిల్లో మున్సిపాలిటీలు, పంచాయితీలు, పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ప్రదానం
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్యక్రమం





అమరావతి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందచేయనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను సీఎం చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులను విజేతలకు అందించనున్నారు. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్‌స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో ఈ అవార్డులు ఇవ్వనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్‌ఎల్ పురం, కోనసీమలోని లొల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా సీఎం చంద్రబాబు అవార్డులు అందించనున్నారు.

### పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం..

# సీఎం చంద్రబాబు సీరియస్

- అనంతపురం, కురుపాం ఘటనలపై ఆరా
- నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): అనంతపురం, కురుపాంల్లో జరిగిన విషాద ఘటనలపై సీఎం చంద్రబాబు ఆరా తీసి విచారణకు ఆదేశించారు. ఈ రెండు ఘటనలపై మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో మాట్లాడిన ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు. అనంతపురం పట్టణంలోని ఐసీడీఎస్ శిశు సంరక్షణ కేంద్రంలో ఆకలితో పసికందు మృతి చెందిన విషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. శిశుగృహంలో ఆయాల మధ్య వివాదంతో పసికందుకు పాలు పట్టక బాలుడు మృతి చెందాడు. అనారోగ్యంతో మృతి చెందినట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పదుల సంఖ్యలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. రెండు ఘటనలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. కాగా పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెళుతున్నారని సీఎంకు మంత్రి సంధ్యారాణి



వివరించారు. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులకు పరామర్శించేందుకు తాను స్వయంగా వెళు తున్నానని చెప్పారు.

# జగన్ పాలనలోనే మెడికల్ సీట్లు ప్రైవేటీకరణ

- పీపీపీ అంటే 33 ఏళ్ళ తరువాత ప్రభుత్వపరమౌతుంది
- పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనం
- వైద్య విద్యకు ఒక్కపైసా రాష్ట్ర నిధులు ఖర్చు చేయని జగన్
- కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం
- జగన్ పాలనలోనే ప్రజారోగ్య విపత్తు

3

## ప్రజలకు మేలు చేసేందుకే జీఎస్టీ సంస్కరణలు

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ బెనిఫిట్స్
- విశాఖ స్టీల్ ప్లాంట్, ఐటీ హబ్ బలోపేతం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

4



## వైద్య శాఖలో అధికార వికేంద్రీకరణ

- అధికారులకు ఫైళ్లపై నిర్ణయాధికారం
- వారి పరిధిలో 28 అంశాల బదలాయింపు
- 45 అంశాల్లో మంత్రి స్థాయిలో 17 అంశాలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం
- పాలనలో సత్వర నిర్ణయాలకు చొరవ

3

# శ్రీశైలానికి మహర్దశ

- తిరుమల తరహాలో అభివృద్ధికి ప్రణాళికలు
- మాస్టర్‌ప్లాన్‌తో ఆలయ అభివృద్ధి
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు
- రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా అభివృద్ధి
- 2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించేలా కేంద్రానికి విన్నవించాలని నిర్ణయం
- శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సమీక్షలో తన ఆలోచనల్ని పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న సీఎం



అమరావతి (చైతన్యరథం): శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయశాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధిపై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు. డోర్నాల, సున్నిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు.

### రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

## టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

- కష్టపడే వారే నాకు దగ్గరగా ఉంటారు
- చేసిన పనులను ప్రజలకు వివరించాలి
- మంత్రి పొంగూరు నారాయణ



*నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృ ద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములై ప్రజలకు తెలియజే యాలని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కార్యకర్త లతో ఆయన సమీక్ష నిర్వహించారు. టీడీపీకి కార్యకర్తలే ఒక బ్రాండ్ అని తెలి పారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసు కుంటూ సమస్యలను పరిష్కరించే వారే నా దగ్గర ఉంటారని తెలిపారు. పనులు చేయడం ఎంత ముఖ్య మో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే అని.. ప్రజల కు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.*

## నకిలీ మద్యాన్ని ఉపేక్షించేది లేదు

- ప్రజల ప్రాణాలకు చేటు కల్తీ మద్యంపై ఉక్కుపాదం
- ములకలచెరువు నకిలీ దందా బాధ్యులపై కఠిన చర్యలు
- నిందితులు ఎంతటివారైనా వదలొద్దు
- నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపాలి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ, కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ములకలచెరువులో ఎక్సైజ్ శాఖ జరిపిన తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని, వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్‌రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లుగా మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టీ రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# వైద్య శాఖలో అధికార వికేంద్రీకరణ

- అధికారులకు దస్త్రాలపై నిర్ణయాధికారం
- వారి పరిధిలో 28 అంశాల బదలాయింపు
- 45 అంశాల్లో మంత్రి స్థాయిలో 17 అంశాలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం
- పాలనలో సత్వర నిర్ణయాలకు చొరవ

అమరావతి (చైతన్యరథం): సత్వర నిర్ణయాలతో పాలనా వేగాన్ని(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచుగా చేస్తున్న సూచనకనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో భారీ స్థాయిలో అధికార వికేంద్రీకరణకు మంత్రి సత్యకు మార్ యాదవ్ ఆదివారం ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. మంత్రిత్వ శాఖకు సంబంధించి మొత్తం 45 ప్రధాన విషయాలకు వందలాది దస్త్రాలు మంత్రి ఆమోదం కోసం అధికారులు పంపి స్తుంటారు. ఈ క్రమంలో ప్రతి ఫైలు 8 అంచెలు దాటి మంత్రి పరిశీలనకొస్తాయి. దీనివల్ల సహజంగా తుది నిర్ణయం/ ఆమోదం తీసుకోవడంలో జాప్యం జరుగుతుంది. పలు పథకాల అమలుకు సంబంధించి లక్షకు పైగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖలో ఫైళ్ల సంఖ్య చాలా ఎక్కువగానే ఉంటుంది. వీటిలో ప్రధానమైన విషయాలతో పాటు కొన్ని రొటీన్ ఫైళ్లు కూడా ఉంటా యి. ఇటువంటి విషయాలపై మంత్రి స్థాయిలో నిర్ణయం అవసరం ఉండదు. పలు విషయాల్లో ప్రిన్సిపల్ సెక్రటరీ, సెక్రటరీ, మంత్రి త్వ శాఖలోని మధ్య స్థాయి అధికారులు, వివిధ విభాగాధిపతులు నిర్ణయాలు తీసుకుంటే సరిపోతుంది. జూన్, 2024లో అధికారం లోకి వచ్చినప్పటి నుంచి దస్త్రాలు సమర్పించే విధానం, సంబంధి త అంశాలు, సమస్యల నేపథ్యంలో పాలనా సంస్కరణలపై మంత్రి దృష్టి పెట్టారు. ఉన్నతాధికారులతో పలు దఫాలుగా చర్చించారు. నిర్ణయాధికార వికేంద్రీకరణకు సంబంధించి ఒక ప్రతిపాదన రాగా, ఇంకా సమగ్రంగా ఉండాలని మంత్రి సూచించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సెక్రటరీ సౌరభ్ గౌర్‌తో చర్చించి విస్తృత వికేంద్రీకరణకు ప్రతిపాదన రూపొందించాలని ఆదేశించా రు. అధికారులతో చర్చించిన ఆయన ఈ మేరకు ప్రతిపాదించిన ప్రణాళికను మంత్రి ఆమోదించారు.

### మంత్రి పరిశీలనలో 17 అంశాలు

మునుపెన్నడూ లేని విధంగా పాలనా సంస్కరణలకు మంత్రి ఆమోదం తెలిపిన వాటిలో వికేంద్రీకరణలో భాగంగా మొత్తం 45 విస్తృత అంశాలకు సంబంధించి కేవలం 17 అంశాలకు చెందిన దస్త్రాలు మాత్రమే మంత్రి ఆమోదం, నిర్ణయం కోసం అధికారులు పంపుతారు. ఈ కోవలోకి వచ్చే అంశాలను పరిశీలిస్తే.. విధాన పరమైన విషయాలు, కేబినెట్..చట్ట సభలకు చెందినవి, ముఖ్య మంత్రి ఆదేశాలు, సూచనలకు సంబంధించినవి, సిబ్బంది నియామకాలు, విజిలెన్స్ వ్యవహారాలు, ఉన్నతస్థాయి అధికారులు, సిబ్బందికి చెందిన సర్వీసు విషయాలు, కొత్త కాలేజీలు, ఆసుప త్రుల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు, తాత్కాలిక సిబ్బంది రెగ్యులరైజేషన్, రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించిన అంశాలు ఉన్నాయి.

### సెక్రటరీకి 15 అంశాలపై నిర్ణయం

వికేంద్రీకరణ మేరకు 15 విషయాల్లో వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ తుది నిర్ణయాన్ని తీసుకుంటారు. ఇందులో కొన్ని అంశా లు పరిశీలిస్తే.. కోర్టుల ఆదేశాల అమలు, నియమాల మేరకు సిబ్బంది వైద్య ఖర్చుల చెల్లింపు, సీఏజీ(కాగ్) ఆడిట్ నివేదికలు, ఇంక్రిమెంట్లు..ఇతర చెల్లింపులు, సెలవుల మంజూరు, విభాగాధి పతుల నిర్ణయంపై సమీక్ష, డీపీసీ సిఫారసుల మేరకు పదోన్నతు లు, విదేశీ పర్యటనలకు అనుమతులు, విచారణాధికారుల నియా మకం, బడ్జెట్ విషయాలు ఉన్నాయి.

### దిగువస్థాయి అధికారుల పరిధిలో 13 అంశాలు

సెక్రటరీ ఆధ్వర్యంలో పనిచేసే డెప్యూటీ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీలు(మిడిల్ లెవెల్ ఆఫీసర్లు) 13 అం శాలపై నిర్ణయం తీసుకునే వీలును కల్పించారు. వీటిలో కొన్ని అంశాలు పరిశీలిస్తే..సెక్షన్ ఆఫీసర్ స్థాయి సిబ్బంది వరకు ఇం క్రిమెంట్లు..ఇతర చెల్లింపులు, సిబ్బందికి అదనపు వైద్యఖర్చుల మంజూరు, ఆర్టీఐ విషయాలు, వివిధ విభాగాల మధ్య సమన్వ యం మరియు సమాచార సేకరణ, సమీక్షా సమావేశాల నిర్వహణ ..తదితర చర్యలు, పెండింగ్ విషయాల పర్యవేక్షణ..పరిష్కారం, శాఖా పరంగా సిబ్బందికి తగు సమాచారం..ఆదేశాల జారీ, ఇతర రొటీన్ విషయాలు ఉన్నాయి.



### బాధ్యత, భాగస్వామ్యం, ఉత్పాదకతల పెంపే లక్ష్యం

వివిధ స్థాయిల్లో నిర్ణయ సాధికారత కల్పించి అధికారులు, సిబ్బందిలో బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు నిర్ణయాలు తీసుకోవడంలో వేగాన్ని పెంచడం, సిబ్బంది ఉత్పాదక తను పెంచడం ఈ వికేంద్రీకరణ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకు మార్ యాదవ్ తెలిపారు. నిర్నయాధికారం వారికి పాలనలో భాగ స్వామ్యాన్ని కల్పిస్తుందని, తద్వారా వారు రెట్టించిన నిబద్ధత, ఉత్సా హాన్ని కలిగిస్తాయని తెలిపారు. మంత్రే చూసుకుంటారులే.. మనమెందుకు శ్రమించాలనే భావన తొలగిపోతుందని పేర్కొ న్నారు. ఈ వికేంద్రీకరణ ఫలితాలను నిరంతరం సమీక్షిస్తూ నివేదికలు అందజేయాలని సెక్రటరీని ఆదేశించారు.

# జగన్ పాలనలోనే మెడికల్ సీట్లు ప్రయివేటీకరణ

2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీయస్ సీట్లలో ప్రయివేట్ కోటా లేదు - జగన్ పాలనలో జీఓనెం: 107,108,133 ద్వారా ఆయన పాలనలో వచ్చిన 6 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50శాతం సీట్లు ప్రయివేటు కేటగిరిలో పెట్టారు - కూటమి పాలనలో కూడా ఈ 50 శాతం సీట్లే పీపీపీ విధానంలో ప్రయివేటు కేటగిరీలో కొనసాగిస్తారు - మిగిలిన 50శాతం సీట్లు అప్పుడు ఇప్పుడు ప్రభుత్వ కోటాలోనే కొనసాగుతాయి. చంద్రబాబు ప్రభుత్వం కొత్తగా చేసిన ప్రయివేటీకరణ ఏమీలేదు. జగన్ చేసిందే కొనసాగుతుంది. పైగా 10 పీపీపీ మెడికల్ కాలేజీల్లో.. జగన్ ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీల్లో కన్నా అదనంగా 110 మెడికల్ సీట్లు ప్రభుత్వకోటాలో వస్తాయి - మరో రెండేళ్ళల్లో అదనంగా 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు వస్తాయి.

### వైద్య విద్యకు ఒక్కపైసా రాష్ట్ర నిధులు ఖర్చు చేయని జగన్

జగన్ పాలనలో ప్రారంభించిన ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాల పూర్తికి రూ. 2475 కోట్లు ఖర్చుచేయలి-కానీ ఖర్చు చేసింది రూ. 609 కోట్లు అంటే 24 శాతం మాత్రమే - ఆనాటికి ఇంకా 76 శాతం పనులు మిగిలేవున్నాయి- ఇలా అరకొర పనులు చేసి ఎన్నికల కోసం ఐదు కాలేజీలు ప్రారంబించారు - 17 కాలేజీలో ప్రారంభించినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు - పైగా చంద్రబాబు ఒక్క కాలేజీ కూడా ప్రారంభించలేదని నిందా ప్రచారం చేస్తున్నారు- చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించారు - అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ, తిరుపతి పద్మావతి మెడికల్ కాలేజీ, నెల్లూరులో ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ, మంగళగిరిలో ఎయిమ్స్ (ఏఐఎంఎస్) లాంటివి ఇందులో ఉన్నాయి - జగన్ పాలనలో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు ఖర్చు చేసిన రూ. 609 కోట్లు మొత్తం కూడ కేంద్ర నిధులే. రాష్ట్ర బడ్జెట్ నుండి రూపాయి కూడా ఖర్చు చేయకుండా అంతా తానే చేసినట్లు మోసపూరిత ప్రచారం చేస్తున్నారు.

### పీపీపీ విధానం ఎందుకు?

జగన్ పాలనలో మెడికల్ కాలేజీ నిర్మాణాలకు ఏడాదికి ఖర్చు చేసింది రూ. 387 కోట్లు - అవి కూడా కేంద్ర నిధులు - ఈ తీరులో మిగిలి ఉన్న కాలేజీల నిర్మాణాలు పూర్తికావాలంటే 15 ఏళ్ళ పడుతుంది-మిగిలిఉన్న 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులు పొందాలంటే ఇంకా 15 ఏళ్ళ వేచి వుండాలా? రాబోయే రెండేళ్లల్లో 1750 సీట్లు పొందాలంటే పీపీపీ విధానం తప్పని సరి అవుతుంది.

### పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనం

ప్రస్తుత విధానం ప్రకారం ఒక్కో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉన్న 150 సీట్లలో 15 శాతం జాతీయకోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయి - అంటే ఒక్కో కాలేజీలో 22 సీట్లు ఇతర రాష్ట్రాలకు పోగా 128 సీట్లు మన రాష్ట్రానికి వస్తాయి. ఈ 128 సీట్లలో జగన్ జగన్ తెచ్చిన జీఓ 107, 108, 133 ప్రకారం 64 సీట్లు ప్రయివేటు కోటా పోగా మిగిలిన 64 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో ఉంటాయి -

పీపీపీ విధానంలో అయితే ఇతర రాష్ట్రాల కోటా ఉండదు -మొత్తం 150 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకే వస్తాయి - ఇందులో ప్రభుత్వ కోటా కింద 75 సీట్లు వస్తాయి-అంటే జగన్ విధానంలో 64 సీట్లు రాగా పీపీపీ విధానంలో 75 సీట్లు వస్తాయి- దీన్ని బట్టి చూస్తే ఒక్కో కాలేజీలో ప్రభుత్వ కోటాలో 11 సీట్లు మరియు ప్రయివేటు కోటాలో మరో 11 సీట్లు అదనంగా మన రాష్ట్ర విద్యార్థులు పొందుతారు- 10 పీపీపీ మెడికల్ కాలేజీల్లో ప్రభాత్వ కోటాలో 110 సీట్లు మరియు ప్రయివేటు కోటాలో మరో 110 సీట్లు.. మొత్తం 220 సీట్లు అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు వస్తాయి.

### పీపీపీ అంటే 33 ఏళ్ళ తరువాత ప్రభుత్వపరమౌతుంది.

గతంలో చంద్రబాబు ప్రభుత్వం కరెంటు కోతలు నివారించడానికి జేగురుపాడులో ఒక విద్యుత ప్లాంట్ పీపీపీ విధానంలో కేటాయించింది - ప్రస్తుతానికి 33 ఏళ్ళు పూర్తి అయినందున నేడు జేగురుపాడు విద్యుత్‌ప్లాంట్ ప్రభుత్వ పరమైంది.

గతంలో జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూడివిజన్ పరిధిలో ఒక ఇంజనీరింగ్ కాలేజీని చంద్రబాబు స్థాపించారు. అందు వల్లనే ప్రతి నలుగురు ఎన్ఆర్ఐల్లో ఒకరు తెలుగువారు వున్నారు. నేడు వైద్యుల కొరత లేక పోవడానికి ఆనాడు చంద్రబాబు ప్రయివేటులో కూడా మెడికల్ కాలేజీలు స్థాపించడమే కారణం - కేవలం ప్రభుత్వరంగంపై ఆధార పడ్డ రాష్ట్రాలు నేడు డాక్టర్ల కొరతతో అవస్థలు పడుతున్నాయి. ఏపీలో నేడు 18 ప్రభుత్వ మరో 18 ప్రయివేటు కాలేజీలు ఉన్నాయి- ఈ పీపీపీ మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ నియంత్రణ ఉంటుంది- ఆ ఆసుపత్రులలో ఉచిత వైద్యం, పరీక్షలు మెరుగ్గా ఉంటాయి- రాజకీయ ప్రయోజనం కోసమే జగన పీపీపీ విధానంపై దుష్ప్రచారం చేస్తున్నారు- తెలుగుదేశం పాలనలోనే వైద్యరంగం అభివృద్ధి అయ్యింది- ఈ ఏడాది బడ్జెట్‌లో వైద్యరంగానికి రికార్డు స్థాయిలో రూ.19 వేల కోట్లు కేటాయించారు.

### జగన్ పాలనలోనే ప్రజారోగ్య విపత్తు

1. నీతి అయోగ్ ర్యాంకింగ్స్‌లో వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014-19)లో ఏపీ దేశంలో 4 వ స్థానంలో నిలిచింది- జగన్ పాలనలో అది 10వ స్థానానికి దిగజారింది.
2. విషపూరిత మద్యంతో 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలు గుల్లయ్యాయి - అందులో 30 వేల మంది మరణించారు - ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులలో చేరిన మద్యం, డ్రగ్స్ రోగుల ఓపీ రికార్డులే ఇందుకు రుజువులు.
3. కరోనాలో 50 వేల మంది లోపే చనిపోయారని జగన్ ప్రభుత్వం చెప్పింది -కాని కేంద్ర ప్రభుత్వ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం (సీఆర్ఎస్) ప్రకారం 2021లో ఏపీలో ఒక లక్షకు పైగా మరణాలు సంభవించాయి -పారాసిటమాల్, బ్లీచింగ్‌తో కరోనాను అరికట్టవచ్చని చెబుతూ జగన్ తేలిగ్గా తీసుకున్నారు. కరోనాలో మద్యం షాపులు నడపడం వల్లనే కరోనా మరణాలు అధికంగా సంభవించాయి.
4. జగన్ దిగిపోతూ ఆరోగ్యశ్రీ బకాయిలు రూ. 1600 కోట్లు పెట్టిపోయారు.
5. జగన్ పాలనలో మందులు, అంబులెన్సుల కొనుగోళ్ళులో భారీ అవినీతి జరిగింది.
6. జగన్ పాలనలో ప్రభుత్వ అసుపత్రులలో చనిపోయిన వారి పార్థివ దేహాల్ని తీసుకెళ్ళడానికి అంబులెన్సుల మాఫియాలు అడిగినంత ఇవ్వలేక మోటారు సైకిళ్ళపై శవాల్ని ఇళ్లకు తీసుకెళ్ళిన దుస్థితిని ప్రజలు చేశారు.
7. జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ ఏ రాష్ట్రంలో పట్టుబడ్డా వాటి మూలాలు ఏపీలోనే తేలేవి - మాదకద్రవ్యాల మహమ్మారికి యువత నిర్వీర్యమైంది - 1750 మంది అత్మహత్యలకు పాల్పడ్డారు. సైకోలుగా మారి అత్యాచారాలకు ఒడిగట్టారు.

ఇలా జగన్ పాలనలో రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు ఏర్పడింది.

హెల్తీ, హేపీ రాష్ట్ర నిర్మాణమే చంద్రన్న సంకల్పం.

- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# ప్రజలకు మేలు చేసేందుకే జీఎస్టీ సంస్కరణలు

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ బెనిఫిట్స్
- విశాఖ స్టీల్ ప్లాంట్, ఐటీ హబ్ బలోపేతం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జీఎస్టీ 2.0 ప్రకటించడం చారి త్రాత్మక పరిణామమని, ఇది దేశంలో ఆర్థిక పెనుమార్పుకు, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదపడుతుందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గాజువాకలో నిర్వహించిన ర్యాలీలో పల్లా మాట్లాడు తూ జీఎస్టీ 2.0 దేశంలో ప్రతి ఇంటికి ఆర్థిక సౌలభ్యాలను తీసుకువస్తూ దసరా, దీపావళి పర్వదినాల్లో ప్రజలకు నిజమైన పండుగ తెచ్చింది. ఏపీలో స్థిర, సంకల్ప పాలన, కేంద్ర ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలతో డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజలకు డబుల్ బెనిఫిట్స్ అందిస్తుందని కొనియాడారు. కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల వాహనాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కార్లు, బైకులు ధరలు తగ్గుముఖం పడడంతో సేల్స్ గణనీ యంగా పెరిగాయి. కేంద్ర పాలనలో దేశం ఆర్థిక, సైనిక శక్తిగా ఎదుగుతున్న సమయంలో స్వదేశీ వస్తువులను ప్రాధాన్యం ఇవ్వ డం అత్యంత అవసరమని అన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు నేరుగా లబ్ధి పొందు తారని తెలిపారు. నిత్యావసర వస్తువులు, వైద్యం, విద్య, వ్యవసా య పరికరాలపై రేట్లు తగ్గించడం, ప్రాణాధార ఔషధాలపై పన్ను రద్దు, ఇతర మందులపై 5 శాతం రేటు విధించడం, విద్యపై జీఎస్టీ పూర్తిగా రద్దు వల్ల ప్రజల భవిష్యత్తుకు భరోసా అందిస్తోందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రం కలసి పనిచేస్తున్నా మని. రూ.14,000 కోట్ల రివైవల్ ప్యాకేజీ సాధించడం, అందులో ఇప్పటికే రూ.9,500 కోట్లు జమ కావడం, ఉత్పత్తి పెరగడం వలన స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు బలమైన పునాది వేసింది. ఇది రాష్ట్రం ఆర్థికంగా బలోపేతానికి, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల అభివృద్ధికి కీలకంగా మారిందని చెప్పారు. విశాఖ పట్నం నగరాన్ని అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబా బు నాయకత్వంలో, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖ తూర్పు తీరంలో అతిపెద్ద ఐటీ హబ్‌గా మారబోతోందని పేర్కొన్నారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టాయని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల జీఎస్టీ 2.0, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, ఐటీ హబ్ ఈ విధంగా ప్రజలకు డబుల్ బెనిఫిట్స్ అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వర్జీనియాలో వైభవంగా శ్రీవారి కళ్యాణం

- తిరుమలను మరిపించేలా కార్యక్రమం
- గోవింద నామాలతో మార్మోగిన పరిసరాలు
- పెద్దఎత్తున పాల్గొన్న ప్రవాసాంధ్రులు



అమెరికా (వర్జీనియా): వర్జీనియా రాష్ట్రంలో వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని క్యాపిటల్ ఏరియా రాయలసీమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తిరుమలను మరిపించేలా అర్చకులు శ్రీవారి కళ్యాణ క్రతు వును కన్నుల పండుగగా నిర్వహించారు. వేదిక పరిసరాలు గోవింద నామాలతో మార్మోగాయి. ముందుగా స్వామివారికి మంగళ స్నానాలు చేయించి పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. వేదికను రంగురంగుల తోరణాలు, పూలతో తీర్చిదిద్దారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు అభిషేకం, అర్చన ఇలా పలు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. సుమారు 300 మందికి పైగా ప్రవాసాంధ్రుల దంపతులు పాల్గొన్నారు. చిన్నారులు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. భక్తి సంగీతంతో అక్కడి వాతావరణం పవిత్రతను సంతరించుకుంది. కళ్యాణ క్రతువు ముగిసిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలను చంద్ర మలవతు, మధుసూదన్‌రెడ్డి, కాశీపతి సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో వర్జీనియా కాంగ్రెస్ ప్రతినిధి సుహాస్ సుబ్రహ్మణ్యం, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన, మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం చంద్ర మలవతు మాట్లాడుతూ అమెరికాలో ఉండే శ్రీవారి భక్తులకు తిరుమల వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం. ఈ మహోత్సవం విజయవంతం కావడం మా అదృ ష్టంగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమాలు సజావుగా జరగడానికి సహకరించిన పండితులు, స్వచ్ఛంద సేవకులు, భక్తులకు ధన్య వాదాలు తెలిపారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన



అమలాపురం (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి కూట మి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం అమలా పురం నియోజక వర్గం అమలాపు రం పట్టణంలోని మత్స్యకారుల కళ్యాణ మండప భవన నిర్మాణా నికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడు తూ మత్స్యకారులంతా ఎప్పటినుంచో టీడీపీకి అండగా ఉంటున్నా రని, చంద్రబాబు కూడా వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. అమలాపురం పట్టణంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించబోయే మత్స్యకారుల కళ్యాణ మండప నిర్మాణానికి తాను అన్ని విధలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులకు కళ్యాణ మండపం నిర్మించడానికి కృషి చేస్తు న్న ఎమ్మెల్యే ఆనందరావును మంత్రి అభినందించారు.

## ఉపాధ్యాయులతోనే ఉత్తమ సమాజం

- మంత్రి నిమ్మల రామానాయుడు

- ఉపాధ్యాయ దంపతులకు సన్మానం
- ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు




పాలకొల్లు (చైతన్యరథం): సమాజంలో అన్ని వృత్తుల్లో ఉపా ధ్యాయ వృత్తి పవిత్రమైనదని.. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది..ఉపాధ్యాయుల వల్లే ఉత్తమ సమాజం తయారవుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పూలపల్లి బైపాస్ రోడ్‌లో లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గురుపూజోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 120 మంది ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను సత్కరించారు. ఆయన గజమాలవేసి సాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిచ్చి పెంచి పెద్ద చేస్తే..ఉపాధ్యా యులు పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దటంతో ఆదర్శవంతమైన ఉత్తమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. తన తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా గత 14 సంవత్స రాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. తాను కూడా రాజకీయాలకు రాక ముందు నర్సాపురం వైఎన్ కళాశాలలో అధ్యాపకునిగా పది సంవత్సరాలు పాటు పని చేసినట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యావ్యవస్థను గాడిలో పెట్టి అనేక సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. దేశంలో 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. వన్ క్లాస్, వన్ టీచర్ విధానంలో విద్యా సంస్కరణలకు లోకేష్ శ్రీకారం చుట్టార న్నారు. రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ ఎం.ముత్యాలనాయుడు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు చేపడుతున్న సేవా కార్యక్రమాలతో పాటు మంత్రి గా పనితీరును ప్రశంసించారు. ఉపాధ్యాయులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రామానా యుడు విందు ఏర్పాటు చేశారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన చికిత్స

- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- కేజీహెచ్‌లో విద్యార్థినిలకు పరామర్శించిన మంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆదివారం సాయంత్రం రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పరామర్శించి వారికి అందుతున్న వైద్యసేవలను గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఐసోలేషన్, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులలో చికిత్స పొందుతున్న విద్యార్థినులకు పరామర్శించి, వారి తల్లిదండ్రులతో మంత్రి మాట్లాడారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో 129 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారన్నారు. అస్వస్థతకు గురైన వారిలో 37 మంది బాలికలను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌లో చేర్పించామన్నారు. బాలికలు కామెర్లు, జ్వరంతో బాధపడుతున్నారన్నారు. కెజిహెచ్‌లో 37 మంది బాలికలకు మెరుగైన వైద్యం అందుతోందని సంతృప్తిని వ్యక్తం చేశారు. మిగిలిన బాలికలు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. పిల్లల్లో కొందరు హెపటైటిస్ – ఏ తో బాధపడుతున్నారని, దీనివల్ల బాలికలు కొంతమేర ఆనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బాలికల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి అన్నారు. పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థినులు చదువుతున్నారని చెప్పారు. హాస్టల్ వద్ద మెడికల్ టీంను ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మంచినీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. పిల్లలందరూ పూర్తిగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

పాఠశాలలో పరిసరాలన్నీ పరిశుభ్రంగానే ఉన్నాయని, పాఠశాలలో నూతనంగా 40 టాయిలెట్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అన్ని పాఠశాలల్లో ఏఎంఎమ్ లు ఉన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాలలో వాతావరణం మారడం వలన ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారని, పిల్లలు పండగలకు వెళ్లివచ్చిన తరువాత కొంత మేర అస్వస్థతకు గురవుతుంటారన్నారు. బాలికలు అస్వస్థతకు గురికావడం పై విచారణ చేస్తున్నామని, ఎవరి తప్పిదమైనా ఉంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# వర్షం బాధిత కుటుంబాలకు టీడీపీ అండ

**రూ. 4 లక్షల చెక్కులు అందించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం, (చైతన్యరథం): భారీ వర్షాలు కారణంగా మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రూ.8 లక్షల చెక్కు పంపిణీ చేశారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సవర చిన్న టుబ్బారు గ్రామంలో మట్టి గోడ కూలి వృద్ధ దంపతులు మృతి చెందారు. మృతి చెందడంతో వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం చేయూతనిచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.4 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, చేతుల మీదుగా మృతిని కుటుంబ సభ్యులకు రూ. 8 లక్షల చెక్కును పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాను బాధితులను ఆదుకుంటాం

**గోడ కూలి మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే**



కురుపాం, (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం కురుపాం మండలం ఉదయపురం గ్రామానికి చెందిన కుంబురుక రెల్లీ వాళ్ల అబ్బాయి కుంబురుక అరవింద్ ఇటీవల తుఫాన్ కారణంగా గోడ తడిచిపోయి గోడ కూలి మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మీరు ధైర్యంగా ఉండాలని తండ్రికి చెప్పి కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో విప్లవ కుమార్ యువరాజు తిరుపతి బలరాం దినేష్ భూషణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విజయనగర ఉత్సవ్ 2005 దృశ్యమాలిక







# ఘనంగా పైడి తల్లమ్మ విజయనగర ఉత్సవ్ -2025 ప్రారంభం

విజయనగరం, (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాలు -2025కు ప్రభుత్వ ప్రముఖులు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, డీసీసీబీ చైర్మన్, పార్లమెంట్ పార్టీ



అధ్యక్షుడు కిమిడి నాగార్జున, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల వద్ద నుండి శోభా యాత్ర ర్యాలీ ప్రారంభించి కోట జంక్షన్ వరకు నిర్వహించారు, అనంతరం కోట ఎదురుగా ఉన్న బొందుకలదిబ్బ వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా కోటలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను, అయోధ్య మైందనంలో ఏర్పాటు చేసిన పెట్ షో ను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.







# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం, (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం అమలాపురం నియోజకవర్గం అమలాపురం పట్టణంలోని మత్స్యకారుల కళ్యాణ మండప భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రిమాట్లాడుతూ మత్స్యకారులంతా ఎప్పటినుంచో తెలుగుదేశం పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నారని గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు కూడా మత్స్యకారులు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అమలాపురం పట్టణంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించబోయే మత్స్యకారుల కళ్యాణ్ మండప నిర్మాణానికి తాను అన్ని విధాల సహాయం చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు కళ్యాణ మండపం నిర్మించడానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును మంత్రి రవీంద్ర ఈ సందర్భంగా అభినందించారు.



# శివాలిక్ రాక... మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఏరువాక

విశాఖపట్నం, (చైతన్యరథం): దేశానికి చెందిన వాణిజ్య నౌక శివాలిక్' దేశంలోనే తొలిసారి విశాఖపట్నం పోర్టు దానుంది. వీఎల్జీసీ (వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్)గా గుర్తింపు పొందిన ఈ నౌకను భారత జెండా జెంద షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' కొనుగోలు చేసింది. కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సోమవారం విశాఖలో దీనికి స్వాగతం పలకనున్నారు. తన తొలి ప్రయాణంలో ఈ నౌక ఎల్పీజీని విశాఖపట్నం పోర్ట్కు తీసుకొస్తోంది. భారత సముద్ర రవాణా వాణిజ్య రంగంలో 'శివాలిక్ కీలక పాత్ర పోషించనుంది. దేశీయ అవసరాలు తీర్చడంతోపాటు అంతర్జాతీయంగా గ్యాస్ రవాణాకి ఒక ముఖ్యమైన సాధనంగా ఉపకరించనుంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులనూ కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు. పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి. నిర్వహణ సామర్థ్యాల పెంపు, మపర్యావరణహిత చర్యలతో 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టారు.

# ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదు

## పలాస ఎయిర్ పోర్టుపై అవగాహన సదస్సులో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



పలాస, (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్మించ తలపెట్టిన ఎయిర్పోర్ట్ వల్ల ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదని పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పరిసర గ్రామాల రైతులతో ఆదివారం పలాస రైల్వేగ్రౌండ్లో ఈమేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు.. ప్రతీ గ్రామంలో సభలు పెట్టి, అందరి ఆమోదంతోనే పనులు మొదలు పెడతామని చెప్పారు. తొలుత విమానాశ్రయ నిర్మాణ ప్రాంతవాసులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిడిమి, మెట్టూరు, చీపురుపల్లి, భేతాళపురం, లక్ష్మీపురం తదితర గ్రామాల ప్రజలు తమ వాదనలను వినిపించారు. సదస్సుకు హాజరైన వారంతా ముక్తకంఠంతో సమ్మతి తెలిపారు. తమ భూములకు అందించే ధర, స్థానికంగా ఉపాధి, వంద శాతం భూమిని కోల్పోయే వారికి అందించాల్సిన అదనపు సహకారం వంటి విషయాలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఏ గ్రామంలో ఎంతమేర భూమి అవసరమో కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామస్థుల అభిప్రాయాలను నిశితంగా విన్న కేంద్ర మంత్రి.. వాటిని నమోదు చేసుకున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రోత్‌తో అవధుల్లేని ఉత్సాహం

విశాఖపట్నం, (చైతన్యరథం): విశాఖ నేవల్ డాక్ యార్డ్‌లో రెండో 'యాంటీ-సబ్మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంధ్రోత్‌ను వైస్ అడ్మిరల్ రాజేష్ పెందర్కర్ సోమవారం జాతికి అంకితం చేయనున్నారు.

భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయి కానుంది. ఇటీవలే అత్యాధునిక యుద్ధనౌకలు అర్నాలా, నిస్తార్, ఉదయగిరి, నీలగిరిల ప్రవేశంతో నౌకాదళంలో కొత్త ఉత్సాహం నెలకొంది. లక్షద్వీప్ లోని ఓ ద్వీపం పేరైన 'ఆంధ్రోత్ను ఈ నౌకకు పెట్టారు. కోల్కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ దీన్ని నిర్మించింది.




# పల్లె ప్రజల జీవన శైలిని మార్చేస్తున్న గ్రామీణ తటాకాలు

చింతపల్లి, (చైతన్యరథం): గ్రామాల్లో చెరువులనగానే అందరికీ ఒక రకమైన చిన్నచూపు.

బహిర్భూమిగా కొందరు పరిసరాలను పాడు చేస్తారు. మరికొందరు పనికిరాని వ్యర్థాలను అందులో పడేస్తారు. ఇంకొందరైతే ఏకంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తారు. కానీ చింతపల్లి మండలం తాజంగిలో ఒక చెరువు ఆ గ్రామ స్వరూపాన్ని.. జీవనశైలిని మార్చేసింది. జోలాపుట్ రిజర్వాయరు నిర్వాసితుల కోసం ఏర్పడిన గిరి పల్లె తాజంగి, వారు వ్యవసాయం చేసుకుని జీవనోపాధి పొందేందుకు వీలుగా 1,500 ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో ఇక్కడ జలాశయం నిర్మించి అనకట్ట కట్టారు. తరవాత కాలంలో దీనిని కొంత అభివృద్ధి చేశారు. ఈ ప్రాంతానికి చెందిన కొందరు గిరిజన రైతులు చెరువును ఆధారంగా చేసుకుని మత్స్యకారులుగా మారారు. గిరిజన మత్స్యకార సొసైటీని స్థాపించారు. మత్స్యశాఖ సహకారంతో ఇదే జలాశయంలో ఏటా చేపపిల్లలను పెంచుతున్నారు. వీటివల్ల స్థానికంగా పలు కుటుంబాలకు ఉపాధి అందుబాటులోకొచ్చింది.

ఏటా చలికాలంలో దూరప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఆంధ్రా కాశ్మీర్గా పేరొందిన లంబసింగి, చెరువులవెనాన్ని సందర్శిస్తారు. దీని సమీపంలో ఉండేది తాజంగి జలాశయమే. మంచు ముసుగులో ప్రకృతి సోయగాల మధ్య ఈ జలాశయం ఆకట్టుకుంటుంది. అందుకే ఈ గ్రామానికి సందర్శకులు తరలివచ్చేలా నిరుద్యోగ యువత అంతా కలసి దీనిని తీర్చిదిద్దారు. పాడేరు ఐటీడీఏ కొంత సహకారాన్ని అందించడంతో ఇక్కడ సాహసక్రీడలకు బీజం పడింది. జలాశయంపైనుంచి గగన విహారం చేసేలా జిప్ లైనర్లను ఏర్పాటు చేశారు. దీనిపై విహరించేందుకు పర్యాటకులు ఆసక్తి కనపరుస్తున్నారు. ఇటీవల బోటు షికారు కూడా మొదలయింది.



### మరిన్ని ఆకర్షణలు

తమ ప్రాంతంలో ఉన్న సహజవనరులను ఎలాగైనా సద్వినియోగం చేసుకోవాలని పర్యాటక వికాస్ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించారు. దూరప్రాంతాల నుంచి సందర్శకులు రావడం వల్ల స్థానికంగా గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతోంది. ఇప్పుడు మిషన్ తాజంగి పేరిట ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశాం. జలాశయమే ప్రధాన వనరుగా పర్యాటకులకు నచ్చేలా మరిన్ని నూతన ఆకర్షణలు అందుబాటులోకి తెచ్చేందుకు రూపకల్పన చేస్తున్నారు.

# సీఎం చంద్రబాబు పీ4 సంకల్ప సాకారానికి సహకరించండి

## మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు, న్యాయమూర్తుల అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయం

చిలకలూరిపేట, (చైతన్యరథం): న్యాయమూర్తుల అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఉన్నతస్థానాల్లో ఉన్న ప్రముఖులు పీ-4లో భాగస్వాములై ముఖ్యమంత్రి సత్సంకల్పానికి తగిన సహాయసహాకారాలు అందించాలని పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మండలం బొప్పూడిలో దేవాదాయ శాఖ నిర్వహించిన వనమహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో గౌరవ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బీ కృష్ణమోహన్‌తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. న్యాయాన్ని పరిరక్షించడమే గాక, న్యాయమూర్తులు సమాజశ్రేయస్సు కోసం, ప్రకృతి పరిరక్షణకోసం తమవంతు కృషిచేయడం స్వాగతించాల్సిన అంశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఆదివారం బొప్పూడిలో దేవాదాయశాఖ ఆద్వర్యంలో గౌరవ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బీ.కృష్ణమోహన్ సమక్షంలో గ్రామంలోని వేంకటేశ్వర, చెన్నకేశవ స్వామి ఆలయాల దివ్యవనంలో జరిగిన నక్షత్ర



వనమహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. బొప్పూడి గ్రామానికి చెందిన ఎందరో వ్యక్తులు వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉండటం సంతోషకరమని, వారి సహకారంతో గ్రామం వేగంగా అభివృద్ధి చెందిందని, గ్రామాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించడానికి తనవంతు కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గౌరవ హైకోర్ట్ న్యాయమూర్తి గారు గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కొండపైన ఉన్న ఆలయాలకు వెళ్లే రహదారిని మరింత అభివృద్ధి చేయాలని, అందుకు వారు సహకరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. బొప్పూడికి చెందిన సంపన్నులు, ఎన్నారైలు, వివిధరంగాల్లో ఉన్న ప్రముఖకులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 విజయవంతానికి తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాటి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సత్సంకల్పమైన పేదరిక నిర్మూలనలో భాగస్వాములై తమతమ గ్రామాల్లోని పేదల అభ్యున్నతికి సహకరించాలన్నారు.

# కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు

## శ్రీనివాసరెడ్డి మరణంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు విచారం, ఇంటికి టీడీపీ నేతలతో వెళ్లి పరామర్శ



గన్నవరం, చైతన్యరథం): గత ఎనిమిది సంవత్సరాలుగా తన వెంట నడిచిన గుంటక శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక మరణం తనను ఎంతగానో కలిసి వేసిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గూడవల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ అనుచరుడు శ్రీనివాస్ రెడ్డి రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. ఆయన ఆకస్మిక మరణ వార్త విన్న యార్లగడ్డ చలించిపోయారు. ఆదివారం మధ్యాహ్నం గూడవల్లి గ్రామంలో మృతుని ఇంటికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన యార్లగడ్డ వారికి ధైర్యం చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తాను గన్నవరం వచ్చినప్పటి నుంచి రాజకీయంగా శ్రీనివాస్ రెడ్డి తనతో పాటే ప్రయాణించారని గుర్తు చేసుకున్న ఆయన శ్రీనివాసరెడ్డి లేని లోటు తీర్చలేనిదని, మంచి అనుచరుడుని కోల్పోయానని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, తెలుగు యువత నాయకులు సొంగా సంతోష్, నెరసు శ్రీకాంత్, సొంగా శశి, కొల్లిపర ధనరాజ్, సొంగా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి కానుకగా టిడ్కో ఇళ్ళు

కడప, (చైతన్యరథం): పేదల సొంతింటి కల నిజం చేసేలా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఇప్పటికే ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణాలను పూర్తి చేసే దిశగా ప్రణాళిక రూపొందించింది. దీపావళి కానుకగా అన్నమయ్య జిల్లాలో 12,571 గృహ ప్రవేశాలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటి వరకు 7,642 ఇళ్లు పూర్తయ్యాయి. పైకప్పు వరకు నిర్మాణ దశలో 930 వరకు ఉన్నాయి. వీటిని త్వరలో పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు.. లక్ష్యం మేరకు మిగిలిన 3,999 ఇళ్లను యుద్ధప్రాతిపతికన పూర్తి చేసి గృహ ప్రవేశాలను వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మదనపల్లెలో టిడ్కో ఇళ్ల పూర్తి రెండు జిల్లాలకు సంబంధించి మదనపల్లెలో ఇప్పటికే టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తవ్వగా.. కడప, జమ్మలమడుగు, ఎర్రగుంట్లలో తుది దశకు చేరుకున్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలోనే చాలా వరకు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు కక్ష్య సాధింపుతో మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తి చేయలేదు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా కాలయాపన చేసింది. వీటిని సంక్రాంతి నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.



# జాతీయ నేతల విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయింపు

గన్నవరం, (చైతన్యరథం): గన్నవరంలో మాజీ ప్రధానుల విగ్రహాల ఏర్పాటుకు 1.5 సెంట్లు స్థలం కేటాయించారు. ఇటీవల గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి సుందరీకరణ పనులు చేయడానికి రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఈ మేరకు రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న మాజీ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను తొలగించాల్సి వచ్చింది. ఈ ముగ్గురు మాజీ ప్రధానుల విగ్రహాల ఏర్పాటుకు అదే చోట స్థలం కేటాయించి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంకట్రావు ప్రత్యేక చొరవ



తీసుకొని ఈ ముగ్గురి విగ్రహాలు ఏర్పాటు కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కనే 1.5సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ అనుమతులు మంజూరు చేయించారు. ఈ విగ్రహాల ఏర్పాటుకు గ్రానైట్ దిమ్మెల నిర్మాణం నిమిత్తం గ్రామపంచాయతీ నుంచి నిధులు మంజూరు చేయించారు. భూముల కేటాయింపు ఉత్తర్వులను ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదివారం ఉదయం ఎఐసిసి సభ్యులు దనేకుల మురళీమోహన్ , కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోల్లు కృష్ణలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తమలం జాన్సీ రాణి, గన్నవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోగులముడి రవీంద్ర పాల్గొన్నారు.

# నెల్లూరు చేపల మార్కెట్‌కు పూర్వ వైభవం

## పునః ప్రారంభించిన పురపాలక శాఖ మంత్రి నారాయణ, తమ కల సాకారం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వ్యాపారులు



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని మూడవ డివిజన్ వేణుగోపాల్ నగర్, మైపాడు రోడ్డులో 20 లక్షలతో ఆధునీకరించిన చేపల మార్కెట్‌ను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పునః ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి స్థానిక టిడిపి నేతలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. తమ కల సాకారం చేసిన మంత్రికి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాసేపు వ్యాపారులతో మంత్రి నారాయణ ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ మార్కెట్ లలో పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదన్నారు. గతంలో ఎవరూ పట్టించుకోలేదని తమ దృష్టికి వ్యాపారులు తీసుకొచ్చారన్నారు. వారి ఇబ్బందులు చూసి చేపల మార్కెట్ కు రూ.20 లక్షలు వెచ్చించి అన్ని సౌకర్యాలతో ఆధునీకరించామన్నారు. దీంతో వ్యాపారుల ఆనందానికి అవధుల్లేవని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సేవ చేస్తేనే ప్రజలే గుర్తిస్తారని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్‌లో 120 షాపులు కూడా సిద్ధం అయ్యాయన్నారు. త్వరలోనే సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. 9 వ డివిజన్ లో 19 ఎకరాల్లో దేశంలోకి బెస్ట్ మార్కెట్ నూ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు వస్తున్నాయన్నారు. నిన్న ఒక్కరోజే 2 ,90 ,000 మంది ఆటో డ్రైవర్లకు రూ.15000 చొప్పున అకౌంట్స్ లో జమ చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...అనంతరం నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ వద్ద జరుగుతున్న పనులను మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు..ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,3వడివిజన్ మాజీ అధ్యక్షుడు శివాలయం చైర్మన్ కోవి రావణయ్య ,అధ్యక్షురాలు కోమరి విజయమ్మ ,వైస్ ప్రెసిడెంట్ కాకర్ల గోవర్ధన్,యూనిట్ ఇంచార్జెస్ శ్రీ లక్ష్మి, కృష్ణ ,తులసి, వాసు బూత్ కన్వినర్స్ బుజ్జయ్య,చెన్నయ్య, శోభ, నాగలక్ష్మి, కవిత,సుదీర్, వెంకటరమణయ్య.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు

## ఎక్స్‌వేదికగా హెచ్చరిక జారీ చేసిన టీటీడీ



తిరుమల, (చైతన్యరథం): వయో వృద్ధుల దర్శనంపై జరుగుతోన్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని శ్రీవారి భక్తులకు తితిదే మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ దర్శనంపై తప్పుదోవ పట్టించేలా సామాజిక మాధ్యమాల్లో గత కొంతకాలంగా చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.. “అసలు వాస్తవాలను వెల్లడించింది రోజూ 1000 మంది వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం తితిదే మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తుంది. టికెట్ పొందిన వ్యక్తికి రూ.50 లడ్డూ ఉచితంగా ఇస్తుంది. తిరుమల నంబి ఆలయానికి ఆనుకొని ఉన్న సీనియర్ సిటిజన్/పీహెచ్సీ లైన్ ద్వారా రోజూ మధ్యాహ్నం 3గంటలకు శ్రీవారి దర్శనానికి వారిని అనుమతిస్తారు” అని తితిదే స్పష్టం చేసింది. అందువల్ల సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యే తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని తితిదే విజ్ఞప్తి చేసింది. సరైన సమాచారం కోసం భక్తులు సంప్రదించాలని అధికారులు కోరారు.

### అది తితిదే రహదారి కాదు..

తిరుమల వెళ్తున్న భక్తులకు మందుబాబులు నరకం చూపిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని సైతం తితిదే ఖండించింది. అలిపిరి మెట్ల మార్గం వద్ద మద్యం తాగి మత్తులో మందుబాబులు ఆ సీసాలను పగులగొట్టి వేశారంటూ కొందరు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని తెలిపింది. అలిపిరి నుంచి రుయా ఆస్పత్రికి వెళ్లే మార్గంలో కొందరు ఆకతాయిలు పగిలిన గాజు సీసా ముక్కలు రోడ్డుపై విసిరి వేశారని తెలిపింది. వాస్తవానికి అది తితిదే రహదారి కాదని పేర్కొంది. అయినా కొందరు అలిపిరి మెట్ల మార్గం వద్ద భక్తులకు ఇబ్బంది అని వక్రీకరిస్తున్నారని మండిపడింది. ఇలాంటి అసత్య వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు వార్తల్ని ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ‘ఎక్స్’లో పోస్టు పెట్టింది.

# వెంటాడుతున్న వర్షాలు

## రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు

అమరావతి, (చైతన్యరథం): ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ చెట్ల కింద ఉండొద్దని సూచించారు. మరోవైపు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. ఈదురు గాలులు సైతం వీచే అవకాశం ఉందని పేర్కొంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.



# రాజకీయాలకు అతీతంగా ఎన్నికల కేసులు ఎత్తేయండి

## కొత్త ఎస్పీని కోరిన దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి



దర్శి, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి హర్షవర్ధన్ రాజును దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ దర్శి నియోజకవర్గంలోని పోలీస్ శాఖ పరంగా ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఆనందంగా జీవించడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగించాలని డాక్టర్ లక్ష్మీ ఎస్పీని కోరారు. అమాయకులపై ఎన్నికల సమయంలో పెట్టిన కేసులను రాజకీయాలకతీతంగా ఎత్తివేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గతంలో కొంతమందిపై కేసులు తొలగించారని, ఇంకా మరి కొంతమంది బాధితులు ఉన్నారని ఆమె వివరించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే మాత్రమే ఉండాలని అక్రమ కేసులు కక్ష సాధింపులు ఉండకూడదు అన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తమ ప్రాంతంలో కూడా ప్రజలకు స్వేచ్ఛగా జీవించేందుకు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సంపూర్ణంగా సహకరించాలని కోరారు. దర్శి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు సహకరించాలన్నారు. ముఖ్యంగా వర్షాల సీజన్లో వాగులు, వంకలు, చెరువులు, నదులు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా... దర్శిలో ట్రాఫిక్ సమస్య శాశ్వత పరిష్కారం చూపే విధంగా.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది కొరతను అధికమించి దర్శి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు మన కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు డాక్టర్ లక్ష్మీ, లలిత్ సాగర్ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సానుకూలంగా స్పందించి ఆయా సమస్యలపై దృష్టి సారించి ఫ్రెండ్లీ పోలీసింగ్ శాంతిభద్రతల పరిరక్షణ ట్రాఫిక్ సమస్య సిబ్బంది కొరత పెండింగ్ కేసులు తదితర అంశాలపై తక్షణమే సమీక్షించి తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

# కల్తీ మద్యం పాపం జగన్‌రెడ్డిదే

**హోల్ సేల్ వ్యాపారమే చేసిన జగత్‌కిలాడీ, వైసీపీ పాలనలో రూ.3500 కోట్ల కుంభకోణం, నేడు డంప్‌ను పట్టుకుంటే ప్రభుత్వంపై విమర్శలు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం**

నెల్లూరు(చైతన్యరథం): ప్రమాదకర మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసిన వారిని పదవులిచ్చి ప్రోత్సహించిన చరిత్ర జగన్ రెడ్డిది.. గత ప్రభుత్వంలో కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసి రూ.3500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులో మీడియాతో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో సమర్థవంతంగా పనిచేసి మద్యం డంప్‌ను పట్టుకుంటే వారిని అభినందించాల్సింది పోయి.. విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా లో కల్తీ మద్యం కేంద్రంపై ఎక్సైజ్ శాఖ అధికారులు రైడ్ చేసి పట్టుకున్నారు. కల్తీ మద్యం రాష్ట్రమంతా జరుగుతోందని, సీఎం చంద్రబాబే ప్రోత్సహిస్తున్నారని జగన్‌రెడ్డి అర్థం లేకుండా మాట్లా డుతున్నారు. అక్రమాలను మా కూటమి ప్రభుత్వం సహించదని హితవుపలికారు. రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో జరుగుతున్న కల్తీ మద్యం కేంద్రాన్ని సీజ్ చేయడంతో పాటు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ప్రభుత్వం, అధికారులు సమర్థవంతంగా పనిచేసినందుకు అభినందించాల్సిందిపోయి నిందలు వేస్తారా? వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా జగన్‌రెడ్డి సారథ్యంలోనే హోల్ సేల్‌గా కల్తీ మద్యం వ్యాపారం జరిగింది. బలవంతంగా గుంజుకున్న డిస్టిలరీల్లో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వ డిపోలు, మద్యం దుకాణాల ద్వారా జనం నెత్తిన పోశారు. ఆ కల్తీ మద్యం తాగి వేలాది మంది అమాయకులు



ప్రాణాలు కోల్పోయా రు. లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారు. డిస్టిలరీలను జగన్ రెడ్డి లెఫ్ట్, రైట్‌లు బలవంతంగా సొంతం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.3500 కుంభకోణం దేశంలోనే ఒక సంచలనం. ఓట్లు వేసి అధికారం ఇచ్చిన ప్రజలకు కల్తీ మద్యం పోసి చంపిన పార్టీగా వైసీపీ చరిత్రలో నిలిచిపోతుంది. ఇన్ని పాపా లు చేసిన జగన్‌రెడ్డి ఈ రోజు నీతులు వల్లించడం విచిత్రంగా ఉంది. చర్యలు చేపడితే విమర్శిస్తారు..చర్యలు చేపట్టకపోయినా విమర్శలు చేస్తారు..ఇదీ ఆయన నిజం. చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో చర్యలు తీసుకోకుండా ఉండదు. తీవ్రమైన ఫ్రస్ట్రేషన్ లోనే నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహించిన చరిత్ర ఆయనది. 2014 లో గవర్నర్ పాలన సాగుతున్న సమయంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులు కల్తీ మద్యంతో అమాయకులను చంపేశారు. కరడుగట్టిన మాఫియాతో కలిసి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని రెండు నియోజకవర్గాల్లో భారీ ఎత్తున డంప్ చేశారు. గోవాతో పాటు పాండిచ్చేరి, కర్ణాటక నుంచి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని తీసుకొచ్చారు. అప్పట్లో అధికారులు 14 డంప్‌లను గుర్తించి కేసులు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై 4, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై 6 కేసులు నమోదయ్యాయి. సర్వేపల్లిలో ఐదుగురు, కావలిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.. వందలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ మద్యం పోసి అమాయకుల ప్రాణాలు తీసిన వారిపై చర్యలు తీసుకోక పోగా పదవులు ఇచ్చి ప్రోత్సహించిన చరిత్ర జగన్‌రెడ్డిది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతిని, మద్యం మాఫియాను ప్రోత్సహించి కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసిన ఆయనకు మాట్లాడే హక్కే లేదని మండిపడ్డారు.

# దుబాయ్‌లో మెగా తెలుగు డయాస్పోరా

**హాజరు కానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల బృందం, ఈ వెంట్ విజయవంతానికి అహరహం శ్రమిస్తున్న ఏపీఎన్ఆర్టీ, ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్**

అమరావతి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్, అబుదాబిలను సందర్శించనున్నారు. ఈ నెల 24న మెగా తెలుగు డయాస్పోరా ఈవెంట్‌కు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య సహకారంతో, 2025 నవంబర్‌లో ప్రతిష్టాత్మక భాగస్వామ్య సదస్సును నిర్వహించాలని యోచిస్తోంది. ఈ ప్రధాన కార్యక్రమం ప్రపంచ పరిశ్రమ నాయకులు, పెట్టుబడిదారులు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చి ఆంధ్రప్రదేశ్‌ను ప్రాధాన్యత గల పెట్టుబడి గమ్యస్థానంగా ప్రదర్శిస్తుంది. ఈ చొరవ విజయవంతం కావడానికి, నవంబర్ 14, 15, 2025న జరగనున్న భాగస్వామ్య సదస్సును పర్యవేక్షించడానికి ప్రభుత్వం మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. సన్నాహాలలో భాగంగా, ఏపీ ఆర్థిక అభివృద్ధి బోర్డు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల బృందం టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి. ఏపీ ఎన్నార్టీ అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ వేమురుతో కలిసి ఈ నెల22 నుండి 24 వరకు దుబాయ్ అబుదాబిలను సందర్శిస్తారు. ఈ ప్రతినిధి బృందం రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, రవాణా, ఆహార పరిశ్రమ, కృత్రిమ



మేధస్సు ఆర్థిక సేవలు వంటి వ్యూహాత్మక రంగాలపై దృష్టి పెడుతుంది. ఈ పర్యటన సందర్భంగా, ఈ నెల 24న దుబాయ్‌లోని ది ఇండియన్ హై స్కూల్‌లోని షేక్ రషీద్ ఆడిటోరియంలో మెగా తెలుగు డయాస్పోరా కార్యక్రమం జరుగుతుంది. 2024 జూన్‌లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు దుబాయ్‌కి వెళ్తున్న నేపథ్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి గల్ఫ్ అంతటా తెలుగు సమాజం నుండి అఖండ స్పందన లభించింది. ఇప్పటికే 5,000 కి పైగా రిజిస్ట్రేషన్లు వచ్చాయని ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రాధా కృష్ణ రవి ప్రకటించారు. ముందస్తు రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే ప్రవేశం ఉంటుందని, ట్రాఫిక్ రద్దీని నివారించడానికి హాజరైన వారందరూ చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్ తీసుకెళ్లాలని, ముందుగానే చేరుకోవాలని నిర్వాహకులు కోరారు. పాల్గొనేవారు భద్రతా ప్రోటోకాల్‌లను పాటించాలని, స్వచ్ఛంద సేవకులతో సహకరించాలని కూడా అభ్యర్థించారు. తెలుగు గల్ఫ్ డయాస్పోరా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వకంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీఎన్ఆర్టీ, ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ గల్ఫ్ తెలుగు సమాజానికి పిలుపునిచ్చాయి.“ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రాధా కృష్ణరావు మార్గదర్శకత్వంలో ఎన్నారై టీడీపీ నాయకులు విశ్వేశ్వరరావు, తులసికుమార్, వాసు రెడ్డి, రాజా రవికిరణ్, సునీల్ కుమార్, ఇతర సభ్యులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు.

# స్వచ్ఛంద సేవతో ఆలయాల్లో పరిశుభ్రత

బనగానపల్లి, (చైతన్యరథం): ఆలయాల్లో స్వచ్ఛతను సాక్షాత్కరించేందుకు అడుగులు పడ్డాయి.. వంద మందితో ప్రారంభమైన స్వచ్ఛ అడుగులు నేడు రెండు వేల మంది జతకట్టారు. ఇప్పటి వరకు 260 ఆలయాలు, కోనేర్లను శుభ్రం చేశారు. వీరి సేవలను ‘స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ 2025’ గుర్తించింది. ఎన్జీవో విభాగంలో స్వచ్ఛత పురస్కారానికి ఎంపిక చేశారు. నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి ప్రాంతాలకు చెందిన కొందరు భక్తులు ఎంవీ శివకుమార్రెడ్డి ఆధ్వర్యంలో జట్టుకట్టారు. ఆలయాల్లోని అపరిశుభ్రత, అసౌకర్యాలను దూరం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని నంద్యాలలోని ప్రథమ నంది ఆలయంలో 2022 మే 12న ప్రారంభించారు. ఇప్పటి



వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలు ఆలయాలతోపాటు తిరుపతి, అరుణాచలం, వారణాసి తదితర పుణ్యక్షేత్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇప్పటి వరకు 260కి పైగా ఆలయాలు వాటితో అనుసంధానంగా ఉన్న కోనేర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. “ ఆలయాల్లో ఉన్నప్పుడు కలిగే అనుభూతి ఎంతో గొప్పది.. సామాన్యులూ స్వామి సేవలో తరించొచ్చు.. అలా చేయడంతో ఎంతో పుణ్యకార్యమంటూ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ప్రభావితం చేశాయి.. ఇదే విషయాన్ని స్నేహితులతో పంచుకొన్నా.. అందరి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని” శివకుమార్రెడ్డి అన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కేడర్

**కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

మడకశిర, (చైతన్యరథం): అమరాపురం మండలం ఏమావతి పంచాయతీ గొల్లమారన పల్లి వైయస్సార్ పార్టీకి చెందిన చెందిన కిరణ్ కుమార్, శివన్న, రంగనాథ్ వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.



## మనిషి కాదు మృగం

**- కుక్కపిల్లలను కొట్టి చంపాడు**

**- నిందితుడిపై స్టేషన్‌లో కేసు నమోదు**

మూగజీవాలపై మృగాళ్లు మనసు కలిచి వేసే దారుణాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఓ వ్యక్తి చిన్న చిన్న కుక్క పిల్లల్ని దారుణంగా కర్రతో కొట్టి చంపేశాడు. కుక్క పిల్లల కారణంగా నిద్ర పాడైందని ఈ దారుణానికి ఒడిగట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధ్యప్రదేశ్‌లోని జబల్ పూర్, జాగ్రతి నగర్‌కు చెందిన గుత్తల్ చక్రబర్తి శనివారం రాత్రి ఇంట్లో నిద్రపోతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే 1.30 గంటల ప్రాంతంలో ఇంటి బయట రెండు కుక్క పిల్లలు మెరుగుతూ ఉన్నాయి. వాటి కారణంగా అతడి నిద్ర భంగం అయింది. దీంతో చక్రబర్తికి కోపం వచ్చింది. కర్ర తీసుకుని ఇంటికి బయటకు వచ్చాడు. కుక్క పిల్లలపై దాడి చేశాడు. విచక్షణా రహితంగా వాటిని కొట్టి చంపేశాడు. ఈ దృశ్యాలు ఇంటి బయట ఉన్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఫుటేజీల తాలూకా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన జంతు ప్రేమికులు పెద్ద సంఖ్యలో స్పందించారు. గోహల్‌పూర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. చక్రబర్తిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కరూర్ తొక్కిసలాట ఒక కుట్ర: ఖుష్బూ

తమిళనాడు కరూర్ పట్టణంలో నిర్వహించిన విజయ్ పార్టీ ర్యాలీలో నెలకొన్న తొక్కిసలాటపై ప్రముఖ నటి, బీజేపీ నేత ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరూర్ తొక్కిసలాటపై ఇవాళ మీడియాతో మాట్లాడిన ఖుష్బూ.. దీని వెనుక కుట్రకోణం కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ఉందని కూడా ఆమె ఆరోపించింది. ఈ తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసింది. రాజకీయ వేత్తగా మారిన ప్రముఖ తమిళ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ర్యాలీ సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఘటన సమయంలో పోలీసుల నిర్వహణలో లోపాలు, అనుమతుల ఆలస్యం, సమర్థవంతమైన ఏర్పాట్లు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి సంకేతాలని ఖుష్బూ ఆరోపించారు. అటు, విజయ్ కూడా ఈ ఘటనను రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తూ, సీబీఐ దర్యాప్తు కోరారు. మద్రాస్ హైకోర్టు ఈ ఘటనపై సిట్ దర్యాప్తును ఆదేశించింది. టీవీకే నాయకుల నిర్లక్ష్యాన్ని కోర్టు ఖండించింది. మరోవైపు, ఈ ఘటన రాజకీయ ఆరోపణలు, బ్లేమ్ గేమ్‌లకు నెలవుగా మారిపోయింది. ప్రభుత్వం వీడియోలు విడుదల చేసి టీవీకే పార్టీ తీరును ఎండగట్టే ప్రయత్నం చేస్తోంది. అదే సమయంలో భవిష్యత్ పబ్లిక్ ఈవెంట్లకు కొత్త మార్గదర్శకాలు రూపొందిస్తామని కూడా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు.

## 8 నుంచి నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ సేవలు

**లండన్, న్యూయార్క్, టోక్యోల సరసన ముంబై**

ముంబై: భారత విమానయాన రంగంలో మరో కీలక మలుపు. ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 8న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయాని ప్రారంభించబోతు న్నారు. ఈ విమానాశ్రయం ముంబైని.. లండన్, న్యూయార్క్, టోక్యోలతో పాటు ప్రపంచంలోని ఉన్నతమైన జంట విమానాశ్రయ నగరాల్లో ఒకటిగా నిలుపబోతోంది. ఈ సరికొత్త నవీ ముంబై ఎయిర్ పోర్ట్ భారతదేశాన్ని ప్రపంచ విమానయాన స్థాయికి తీసుకెళ్తుందని భావిస్తున్నారు. 1,160 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఎన్‌ఎంఐఏను అదానీ ఎయిర్ పోర్ట్ హోల్డింగ్స్ (74%), సీఐడీసీవో (26%) మేర ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో అభివృద్ధి చేశారు. దీని కమలం-ఆకృత డిజైన్ భారతీయ వారసత్వాన్ని అత్యాధునిక, స్థిరమైన ఇంజనీరింగ్‌తో మిళితం చేస్తుంది. అంతే కాదు ఇది ఆసియాలోని అత్యంత అధునాతన విమానాశ్రయాలలో ఒకటిగా నిలువబోతోంది. మొదటి దశలో ఒక రన్‌వే, టెర్మినల్‌తో ఏటా 20 మిలియన్ల మంది ప్రయాణికులకు ఈ ఎయిర్ పోర్ట్ సేవలందించనుంది. ఎన్‌ఎంఐఏ నాలుగు టెర్మినల్స్, రెండు రన్‌వేలు అందు బాటులోకి వస్తే ఇది పూర్తి సామర్థ్యంతో ముందుకు వెళ్తుంది. అప్పుడు సంవత్సరానికి 155 మిలియన్ల ప్రయాణికులకు సేవలందించే స్థాయి వెళ్తుంది. అంతేనా.. ఈ విమానాశ్రయం ఒక భారత ప్రధాన కార్గో హబ్‌గా కూడా మారబోతోంది. ఇది ఏటా 0.5 మిలియన్ల నుండి 3.2 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేస్తుంది. దీనికి పూర్తిగా ఆటోమేటెడ్, ఏఐ- ఎనేబుల్డ్ టెర్మినల్ సహకరిస్తుంది. పునరుత్పాదక శక్తి, వర్షపు నీటి సంరక్షణ, కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీ వంటి ఎన్నో విశిష్ట లక్షణాలతో దీనిని రూపొందించారు.

# ఈవీఎంలో అభ్యర్థుల ఫొటోలు కలర్‌లో..

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎన్నికల కమిషన్ చురుకుగా సమావేశాలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం నాడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా.. ఆదివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో పాట్నాలో ఎన్నికల కమిషన్ సమావేశమైంది. అనంతరం ఎన్నికల సన్నద్ధతపై మీడియాకు వివరాలు తెలియ జేసింది. ఈవీఎంలపై సీరియల్ నెంబర్ ఫాంట్ పెద్దదిగా, అభ్యర్థుల ఫొటోలు కలర్‌లో ఉంటాయని, ఈ ప్రక్రియ బీహార్ ఎన్నికల నుంచే మొదలవుతోందని చెప్పారు. ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్ ఇన్‌సర్ట్ చేసి



నప్పుడు ఫొటో బ్లాక్ అండ్ వైట్‌లో ఉంటే గుర్తించడం కష్టమవుతోందని, ఎన్నికల గుర్తుల విషయమూ అంతేనని అన్నారు. ఈసారి నుంచి దేశవ్యాప్తంగా సీరియల్ నెంబర్ ఫాంట్లు పెద్దవిగా ఉండేలా, అభ్యర్థుల ఫొటోలు కలర్‌లో ఉండేలా చర్యలు తీసు

**పెద్దగా సీరియల్ నెంబర్ ఫాంట్**

కుంటున్నామని తెలిపారు. కాగా, ఎన్నికల కమిషన్‌తో జరిపిన సమావేశంలో బీహార్ ఎన్నికలు ఒకటి లేదా రెండు విడతల్లో పూర్తి చేయాలని వివిధ పార్టీలు కోరాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలని నితీష్ సారథ్యంలోని జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ) కోరగా.. జేడీయూ భాగస్వామ్య పార్టీగా ఉన్న బీజేపీ ఒకటి లేదా రెండు దశల్లో ఎన్నికలు జరపాలని సూచించింది. లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్జేడీ ఒకటి లేదా రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖత తెలిపింది.

# ఆ హత్యలపై న్యాయ విచారణ జరగాలి

**జైలు నుంచి వాంగ్‌చుక్ డిమాండ్**

జోథ్‌పూర్: లద్దాఖ్ ప్రజలు రాష్ట్ర హోదా కోసం చేపట్టిన పోరాటాన్ని గాంధేయవాద పద్ధతిలో అహింసా మార్గంలో కొనసాగించాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కోరారు. లెహ్ నిరసనల్లో నలుగురు మృతిచెందడంపై ఆయన స్వతంత్ర న్యాయ విచారణకు డిమాండ్ చేశారు. లద్దాఖ్‌లో హింసాత్మక ఘటనల అనంతరం జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టయిన వాంగ్‌చుక్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జోథ్‌పూర్ జైలులో ఉన్నారు. వాంగ్‌చుక్‌ను ఆయన అన్నయ్య డోర్జీ లే, న్యాయవాది ముస్తఫా హాజి జైలులోనే కలుసుకున్నారు. తన లాయర్ ద్వారా వాంగ్‌చుక్ లద్దాఖ్ వాసులను ఉద్దేశించి తాజా ప్రకటన చేశారు. 'నేను శారీరకంగా, మానసికంగా బాగున్నా.



నా కోసం ఆందోళన చెందుతున్న వారందరికీ కృతజ్ఞతలు. లెహ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నలుగురు లద్దాఖ్ వాసుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. వారి మృతిపై స్వతంత్ర న్యాయ విచారణ జరగాలి. ఇది జరగనంత వరకూ నేను జైలులోనే ఉండేందుకు సిద్ధంగా ఉన్నా' అని వాంగ్‌చుక్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర హోదా డిమాండ్‌కు తాను బలంగా కట్టుబడి ఉన్నట్టు వాంగ్‌చుక్ తెలిపారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడం, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో దానిని చేర్చడం అనే న్యాయబద్ధమైన డిమాండ్లకు సంబంధించి అపెక్స్ బాడీ, కేడీఏకు బాసటగా నిలుస్తానని, లద్దాఖ్ ప్రజల ప్రయోజనాల కోసం అపెక్స్ బాడీ ఏ నిర్ణయం తీసుకున్నా తాను వెన్నంటి ఉంటానని చెప్పారు. ప్రజలు గాంధేయవాద పద్ధతిలో శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. లెహ్‌లో శాంతియుత నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఒక జవానుతో సహా నలుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఘటన జరిగిన రెండ్రోజుల తర్వాత వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం కింద పోలీసులు అరెస్టు చేశారు.

# డార్జిలింగ్‌లో కొండచరియల బీభత్సం

**17 మందికి చేరిన మృతులు**

డార్జిలింగ్: పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ హిల్స్‌లో భారీ వర్షాలు భయోత్పాతం సృష్టిస్తున్నాయి. ఆదివారం నాడు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 17 మంది వరకూ మృతిచెందగా.. పలువురి జాడ గల్లంతైంది. అనేక ఇళ్లు కొట్టుకుపోగా, రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెగని వర్షాలతో మిరిక్, కుర్సియోంగ్‌లోని పలు టూరిస్ట్ హాట్‌స్పాట్‌లు, పట్టణాలను కలిపే ఇనుప వంతెన కూలిపోయింది. సర్సాలి, జస్బీర్‌గావ్, మిరిక్ బస్తి, ధర్ గావ్, మిరిక్ లేక్ ప్రాంతాల్లో పలువురు మరణించినట్టు అధికారులు చెబుతున్నారు. మట్టి, రాళ్లు, బురదలో పలు ఇళ్లు కూరుకుపోగా, ధర్‌గావ్‌లో నలుగురిని సహాయక బృందాలు కాపాడాయి. కుండపోత వర్షాల ప్రభావం డార్జిలింగ్, కలింపాంగ్ ప్రాంతాలపై ఎక్కువగా ఉంది. ఇలామ్ జిల్లాలో ఐదుగురు, పటేగాన్, మున్సేబుంగ్, ద్యూమా, ధుసుని, రత్మాట్, ఘోసాంగ్ ప్రాంతాల్లో మరో తొమ్మిది మంది





మరణించినట్టు అధికారులు తెలిపారు. మిరిక్ లేక్ ఏరియాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. పలు ప్రాంతాలకు ఎమర్జెన్సీ వాహనాలు చేరేందుకు అంతరాయం కలుగుతుండటంతో హెలికాప్టర్లను రంగంలోకి దింపినట్టు అధికారులు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో చిక్కుకుపోయిన టూరిస్టులకు సాయపడేందుకు డార్జిలింగ్ పోలీసులు హెల్ప్‌లైన్ నెంబర్లు జారీ చేశారు. 9191478 89078 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాల్సిందిగా అధికారులు కోరారు.

**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం..**

డార్జిలింగ్‌లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడి పలువురు మృతిచెందడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావాలని, క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని తెలిపారు.

# దగ్గు మందుతో 10 మంది చిన్నారుల మృతి

**-- మధ్యప్రదేశ్ వైద్యుడి అరెస్టు**

మధ్యప్రదేశ్ చింద్వారా జిల్లాలో కోల్డ్రిఫ్ దగ్గు మందు తాగి 10 మంది చిన్నారులు మరణించిన కేసులో పోలీసులు ఓ డాక్టర్‌ను అరెస్టు చేశారు. చిన్నారులకు ఈ కాఫ్ సిరప్‌ను సూచించినందుకు డా.ప్రవీణ్ సోనీని అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు పోలీసులు, డా.సోనీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సిరప్‌ను తయారు చేసిన శ్రీసన్ ఫార్మాసిటుకల్స్ ఆపరేటర్లపై కూడా కేసు పెట్టారు. బ్లాక్ మెడికల్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. చిన్నారులకు డా. సోనీ కోల్డ్రిఫ్ దగ్గు మందును సూచించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఆ సిరప్‌లో డై ఇథిలిన్ గ్లైకాల్ (డీఈజీ) అనే విషపూరిత రసాయనం ఉన్నట్టు ల్యాబ్ రిపోర్టుల్లో వెల్లడైంది. డీఈజీతో



కిడ్నీలు చెడిపోయి మరణం సంభవిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక దగ్గు మందుతో మరణాల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆరోగ్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. చిన్నారులకు కాఫ్ సిరప్‌లు సూచించే విషయంలో అప్రమత్తత పాటించాలని తెలిపింది. కాఫ్ సిరప్ విషయంలో పలు రాష్ట్రాల కూడా అప్రమత్తమయ్యాయి. చిన్నారుల మరణాలకు కారణమైన కోల్డ్రిఫ్ ఔషధాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం శనివారం నిషేధం విధించింది. ఇక కాంచీపురం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న శ్రీసన్ ఫార్మాసిటుకల్స్‌పై అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. అక్టోబర్ 1న రాష్ట్ర ప్రభుత్వం మధ్యప్రదేశ్ తరహా నిషేధాన్ని ప్రకటించింది. ఈ క్రమంలోనే కేరళ రాష్ట్రం కూడా కోల్డ్రిఫ్‌ను నిషేధించింది. ఈ దగ్గుమందు విక్రయాలు చేయొద్దని ఆదేశించింది. కులుషితమైన కోల్డ్రిఫ్ దగ్గుమందు బ్యాచ్ తమ రాష్ట్రంలో లేకపోయినా ముందు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది.

# బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ ఓకే

## గాజాయుద్ధంపై ట్రంప్ ప్రకటన

గాజా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. గాజాలోని బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనన ఇరుపక్షాలు అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ ప్రణాళిక తొలి దశలో భాగంగా గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ తాజాగా అంగీకరించినట్టు ట్రంప్ తెలిపారు. గాజా నుంచి బలగాల ఉపసంహరణ సమాచారాన్ని హమాస్‌కు కూడా పంపించామని, హమాస్ కూడా అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్-హమాస్ మధ్య బందీలు, ఖైదీల అప్పగింత ప్రారంభమవుతుందన్నారు. ఆ తర్వాత బలగాలు ఉపసంహరణకు నిబంధనలు రూపొందిస్తామన్నారు. అయితే గాజా నుంచి బలగాల ఉపసంహరణ విషయమై ఇజ్రాయెల్ ఇప్పటివరకు ప్రకటన చేయలేదు.

### -- హమాస్‌కు తుది హెచ్చరిక --

ఇజ్రాయెల్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకునేందుకు పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన గడువు మరి కొన్ని గంటల్లో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రంప్ హమాస్‌కు తుది హెచ్చరిక చేశారు. తాను సూచించినట్టు గాజాపై హమాస్ తన అధికారాన్ని వదులుకోకపోతే భూమ్మీద లేకుండా పోతుందని హెచ్చరించారు. గాజాపై దాడుల నిలిపివేతకు ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహూ సిద్ధంగానే ఉన్నారని అన్నారు.





## ప్రపంచ శాంతి పరిరక్షణలో భారత సైనిక దళాలదే పైచేయి

ప్రపంచ శాంతిని పరిరక్షించడంలో భారత సైనిక దళాలు ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. తాత్కాలిక భద్రతా దళం ప్రపంచంలోని కల్లోలిత ప్రాంతాల్లో శాంతి స్థాపనకు సైన్యాన్ని మోహరించి శాంతిభద్రతలను కాపాడుతుంది. ఇందు కోసం ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి సైన్యాన్ని సమీకరించి ఆయా ప్రాంతాల్లో మోహరిస్తుంది. ఇలా ఐక్యరాజ్యసమితి పంపిం చే దళాల్లో ఎక్కువ మంది భారత సైనికులే కావడం విశేషం. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్య సమితి తాత్కాలిక భద్రతా దళాల్లో భారతదేశానికి చెందిన సైనిక పరిశీలకులు, సిబ్బంది, అధికారులు ఉన్నారు. ఇది ప్రపంచ శాంతిభద్రతలకు భారతదేశపు అచంచల మైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. 1950 నుంచి భారత్ ప్రపం చవ్యాప్తంగా 50కి పైగా మిషన్లకు 2,90,000 మందితో కూడిన శాంతి పరిరక్షక దళాలను పంపింది. రెండవ సూడాన్ అంత ర్యుద్ధాన్ని ముగింపచేయడంలోనూ భారత సైనికులు ఎంతో కీలకపాత్ర పోషించారని 'అబై' కోసం ఏర్పాటు చేసిన యూఎన్ తాత్కాలిక భద్రతా దళం మేజర్ జనరల్ రాబర్ట్ యా ఆఫ్రామ్ తెలిపారు. ఇది ఐక్యరాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సూడాన్ – దక్షిణ సూడాన్ మధ్య వివాదాస్పదమైన అబై ప్రాంతంలో శాంతి నిర్వహణ కోసం 2011లో ఏర్పాటు చేసిన ఒక శాంతి స్థాపన బలగం. ఇలా భారత్ యూఎన్ శాంతి పరిరక్షక ప్రయత్నాలకు ప్రపంచంలోనే అతిపెద్ద సహకారిగా నిలిచింది. ప్రస్తుతం, ప్రపంచ వ్యాప్తంగా శాంతిభద్రతల్ని కాపాడటానికి ఏర్పాటు చేసిన 11 క్రియాశీల మిషన్లలో తొమ్మిదింటిలో 5,000 మందికి పైగా భారతీ య సైనికులు పనిచేస్తున్నారు. ఈ ప్రయత్నంలో దాదాపు 180 మంది భారతీయ శాంతి పరిరక్షకులు వీర మరణం పొందారు.

## అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణం కోసం పాక్ ప్రయత్నాలు

అమెరికా– పాకిస్థాన్ల మధ్య సంబంధాలు ఇటీవల బలపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అరేబియా సముద్రంలో పోర్టు నిర్మాణంపై పాక్ అమెరికా అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ ఇటీవల అగ్రరాజ్యంలో పర్యటించి సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఈ ప్రతిపాదనలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలో ఓడ రేవు నిర్మించే అంశం గురించి మునీర్ యూఎస్ అధికారుల ముందు ఉంచారు. దీంతో తమ దేశంలోని పాస్నీలో లభించే కీలక ఖనిజాల రవాణాకు దీన్ని ఉపయోగించవచ్చనేది పాక్ ఆలోచన. ఈ టెర్మినల్ ప్రాజెక్టు గురించి అటు అమెరికా అధికారులు కానీ.. ఇటు పాక్ అధికారులు కానీ ఎవరు స్పందించలేదు.

## భారత్, పాక్ కనుమరుగవుతాయి

### ❑పాకిస్థాన్ ఆర్మీ వార్నింగ్

ఇటీవలి కాలంలో భారత రాజకీయ నాయకులు, ఆర్మీ అధికారులు చేస్తున్న వ్యాఖ్యలపై పాకిస్థాన్ ఆర్మీ ఆందోళన వ్యక్తం చేసింది. రెండు దేశాల మధ్య భవిష్యత్తులో మరోసారి యుద్ధం జరిగితే అది పెను విధ్వంసానికి కారణం కావొచ్చని హెచ్చరించిం ది. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. తమ మీద మరోసారి దాడి చేసేందుకు భారత్ సాకులు సృష్టించుకుంటోందని పాక్ ఆర్మీ ఆ ప్రకటనలో ఆరోపించింది. పాకిస్థాన్ ఆర్మీని ప్రపంచ పటం నుంచి తుడిచేస్తామని సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం హెచ్చరించారు. అలాగే తమ పౌరులను రక్షించుకోవడానికి అవసరమైతే సరిహద్దులను దాటి కూడా యుద్ధం చేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల హెచ్చరించారు. ఈ ప్రకటనలపై శనివారం పాక్ ఆర్మీ స్పందించింది. పాక్‌ను ప్రపంచ పటం నుంచి తప్పిస్తామనే హెచ్చరికపై స్పందిస్తూ.. అలాంటి పరిస్థితి వస్తే రెండు దేశాలూ కనమరుగవుతాయని హెచ్చరించింది. మరోసారి యుద్ధం చెలరేగితే.. పాకిస్థాన్ వెనక్కి తగ్గదు. వేగంగా, విధ్వసకరంగా, గట్టిగా బదులిస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదు' అని పాక్ ఆర్మీ పేర్కొంది. భారత దేశ అత్యున్నత్త భద్రతా యంత్రాంగం నుంచి వస్తున్న యుద్ధోన్మాద, కవ్వింపు ప్రకటనలు ఆందోళనకరమని, అవి దక్షిణాసియాలో శాంతి, సుస్థిరతపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని పాక్ ఆర్మీ పేర్కొంది.

## అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గుదల

# దాదాపు సగానికి పడిపోయిన వైనం

ఉన్నత చదువుల కోసం అమెరికా యూనివర్సిటీలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఈ ఏడాది జులై, ఆగస్టుల్లో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య అంతకుముందు ఇదే కాలంతో పోలిస్తే దాదాపు సగం మేర తగ్గింది. అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ లెక్కల ప్రకారం, ఈ ఆగస్టులో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య 41,450. గతేడాది ఆగస్టులో మాత్రం ఏకంగా 74,825 మంది భారతీయ విద్యార్థులు అమెరికా వెళ్లారు. గత ఏడాది జులైలో 24,298 మంది వెళ్లగా ఈ ఏడాది వారి సంఖ్య 13,027కు తగ్గిపోయింది. అంతేకాకుండా, ఓపీటీ ప్రోగ్రామ్ లేని పక్షంలో 54 శాతం మంది విద్యార్థులు అమెరికా యూనివర్సిటీలకు వెళ్లరని కూడా సంస్థ అంచనా వేసింది. అమెరికాలోని విదేశీ విద్యార్థుల్లో



సంఖ్యాపరంగా భారతీయులు టాప్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇక ఈ ఏడాది మార్చ్ నుంచి మే మధ్య కాలంలో భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్య కూడా భారీగా తగ్గింది. కోవిడ్ తరువాత ఇంత తక్కువ సంఖ్యలో వీసాలు జారీ కావడం ఇదే తొలిసారి. ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే అమెరికాకు భారతీయుల రాక తగ్గిపోయింది. వీసా ఇంటర్వ్యూల వాయిదా, సోషల్ మీడియా ప్రొఫైల్స్‌పై నిఘా వంటివన్నీ ప్రతికూల ప్రభావం చూపించాయి. అమెరికా యూనిర్సిటీల్లో అడ్మిషన్లు పొందేవారికి మార్చి–మే నెల మధ్య కాలం అత్యంత కీలకమైనది. ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో అడ్మిషన్లు పొందే విదేశీ విద్యార్థులు మార్చి–మే నెలల్లోనే వీసాలకు సిద్ధమవుతారు. అయితే, ఈ కాలంలో వీసాల జారీ ఏకంగా 27 శాతం మేర తగ్గింది. అమెరికా వలసల శాఖ లెక్కల ప్రకారం, 2024లో అమెరికాకు వెళ్లిన విదేశీ విద్యార్థుల్లో భారతీయుల వాటా 27 శాతం. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 11.8 శాతం ఎక్కువ. ఇక గతేడాది ఓపీటీ ఎంచుకున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల వాటా 48 శాతం కాగా చైనీయుల వాటా 20.4 శాతం. దీంతో, ఈ రెండు దేశాలు తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.

# నేపాల్‌లో భారీ వర్షాలు..వరదలు





### --18 మంది మృతి

నేపాల్: మొన్నటివరకూ జెన్ జెడ్ ఆందోళనతో అట్టుడికిన దాయాది దేశం నేపాల్.. ఇప్పుడు భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమౌతోంది. కుండపోత వర్షాలు, పెల్లుబికుతున్న వరదలతో ఇప్పటివరకూ ఆదేశంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. నేపాల్‌లోని ఇలమ్ జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. గత 24 గంటల్లో మృతుల సంఖ్య ఈ స్థాయికి చేరడం పరిస్థితికి అద్దం పడుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని కోషి ప్రావిన్స్ పోలీస్ ప్రతినిధి ఎస్ఎస్‌పి దీపక్ పోఖ్రేల్ పేర్కొన్నారు. 'వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నామని, ప్రస్తుతం ప్రాథమిక వివరాలు మాత్రమే తమ వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. ఇలమ్ జిల్లాలోని సూర్యోదయ మున్సిపాలిటీలో 5 మంది, మాంగ్సెబుంగ్ మున్సిపాలిటీలో ముగ్గు రు, ఇలమ్ మున్సిపాలిటీలో ఆరు మంది, డెయుమై మున్సిపాలిటీలో ముగ్గురు, ఫాక్‌ఫోక్‌థుమ్ విలేజ్ కౌన్సిల్‌లో ఒక్కరు మరణించారని సదరు అధికారి తెలిపారు. నేపాల్లో వర్షాకాలం సెప్టెంబర్ చివరి వారంతో ముగిసినప్పటికీ, మళ్లీ వర్షాలు ముంచెత్తడంతో వరదలు, కొండచెరియలు విరిగిపడ్డం తదితర ఉపద్రవాలు సంభవించాయి. ఈ ఏడాది వర్షాలు గట్టిగా పడతా యనే అంచనా ఉన్నప్పటికీ, ఈ నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా ఇంతటి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. కాఠ్మాండూ వ్యాలీలో నదులు (బాగ్మతి, హనుమంతే, మనోహ రా మొదలైనవి) నీటి స్థాయిలు పెరిగి, వరదలు, ల్యాండ్ స్లైడ్‌లకు కారణమవుతున్నాయి. సున్సరి, ఉదయ్‌పూర్, సప్తరి, సిరాహా, ధనుషా, మహొత్తరి, సర్లాహి, రౌతహట్, బరా, పార్సా, సింధులి, డోలఖా, రామెఛాప్, సింధుపాల్‌చోక్, కవ్రేపాలాన్‌చోక్, కాఠ్మాండూ, లాలిత్పూర్, భక్తపూర్, మక్వాన్‌పూర్, చిత్వాన్ జిల్లాల్లో హై రిస్క్ ఉందని హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. రెస్క్యూ ఆపరేషన్లకు నేపాల్ ఆర్మీ, పోలీస్ ఫోర్స్, నేపాల్ పోలీస్ అన్ని ప్రభావిత ప్రాంతాల్లో మోహరించాయి. కాఠ్మాండూ వ్యాలీలో ప్రధాన నది చుట్టుపక్కల గ్రామాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నివాసితులు, వాహనదారులు నదీ సమీపంలో ప్రయాణం చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్‌లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# అమ్మాయిల చేతుల్లోనూ చిత్తుగా ఓడిన పాక్

## 88 పరుగుల తేడాతో భారత్ విజయం - ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్

ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత జట్టు దాయాది పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఆరో మ్యాచ్‌లో 88 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది వరుసగా రెండో విజయం కాగా.. పాకిస్థాన్‌కు రెండో ఓటమి కావడం గమనార్హం. వన్డే ఫార్మాట్‌లో పాకిస్థాన్‌పై భారత్ తరచూ గెలుపొందుతూనే ఉంది. ఇప్పటివరకు జరిగిన 12 వన్డేల్లోనూ టీమిండియాదే పైచేయి కావడం విశేషం.




**భారత బ్యాటింగ్‌లో ప్రతిభ**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బ్యాటర్లలో హర్లీన్ డియోల్ (46) సంయమనంతో కూడిన ఇన్నింగ్స్ ఆడగా.. చివర్లో రిచా ఘోష్ (20 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు పోరాడగలిగే స్కోరు అందించింది. ఓపెనర్ ప్రతీకా రావల్ (31) దయానా బేగ్ బౌలింగ్‌లో వరుసగా మూడు ఫోర్లు కొట్టి మంచి ఆరంభాన్ని ఇచ్చినా, స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన (23) త్వరగా ఔట్ కావడంతో టాపార్డర్‌పై ఒత్తిడి పెరిగింది.

పాకిస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి క్రీజులో కుదురుకోవడానికి భారత బ్యాటర్లకు అవకాశం ఇవ్వలేదు. ముఖ్యంగా, ఫాస్ట్ బౌలర్ దయానా బేగ్ 69 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, కెప్టెన్ ఫాతిమా సనా 38 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. హర్లీన్ డియోల్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (19)తో కలిసి 39 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత జెమీమా రోడ్రిగ్స్ (32)తో కలిసి 45 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు పడటంతో భారత్ ఇబ్బంది పడింది. దీప్తి శర్మ (25), స్నేహ రాణా (20) జోడీ 42 పరుగుల భాగస్వామ్యంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. చివరి నాలుగు ఓవర్లలో రిచా ఘోష్ 3 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. చివరికి భారత్ 247 పరుగులకు ఆలౌటైంది.

**పాక్ పతనం: 159 పరుగులకే ఆలౌట్**

248 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు, భారత బౌలర్ల ముందు తలవంచింది. 43వ ఓవర్‌లోనే కేవలం 159 పరుగులకే ఆలౌట్ అయిపోయింది. పాకిస్తాన్ బ్యాటర్లలో సిద్రా అమీన్(81), నటాలియా పర్వేజ్(33) తప్ప మిగతా వారెవరూ రాణించలేదు. భారత బౌలర్లు క్రాంతి గౌడ్, దీప్తి శర్మ చెరో మూడు వికెట్లు తీసి పాకిస్థాన్ పతనాన్ని శాసించారు.

# ధోనీ నాయకత్వంలో ఆడలేకపోయా..

టీమిండియాలో ఇప్పటివరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి స్టార్ కెప్టెన్ల సారథ్యంలో దుమ్ము రేపిన సూర్యకుమార్ యాదవ్... ఇప్పుడు తానే కెప్టెన్‌గా అంగరంగ వైభవంగా దూసుకుపోతున్నాడు. అయితే తన కెరీర్‌లో ఇప్పటికీ తాను చాలా బాధపడే విషయం ఏంటో తాజాగా ఓ ఇంటర్వ్యూలో సూర్య వెల్లడించాడు. తన ఆల్‌టైమ్ ఐడల్ అయిన మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఒక్క మ్యాచ్ అయినా ఆడలేకపోయిన విషయం తనకు తీరని బాధగా మిగిలిందని చెప్పాడు. "ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఒక్క మ్యాచ్ అయినా అతడి సారథ్యంలో ఆడాలనేదే నా కోరిక. కానీ ఆ ఛాన్స్ రాలేదు. ఐపీఎల్లో మేమిద్దరం విభిన్న జట్లకు ప్రాతినిధ్యం వహించాం. కానీ, ప్రత్యర్థిగా ఆడినా, స్టంప్స్ వెనుక ధోనీ చూపే కూల్‌నెస్ చూస్తూ ఆశ్చర్యపోయేవాడిని. ఒత్తిడిలోనూ రిలాక్స్‌డ్‌గా ఉండటం, పరిణామాలను అర్థం చేసుకుని క్షణాల్లో నిర్ణయాలు తీసుకోవడం... ఇవన్నీ నేర్చుకున్న విలువైన పాఠాలు," అని సూర్య ప్రశంసలు గుప్పించాడు.



విరాట్ కోహ్లి గురించి మాట్లాడుతూ... "భారత జట్టులోకి నన్ను పరిచయం చేసిన సారథి విరాట్. అతడు కష్టమైన టాస్కులు ఇవ్వడంలో మాస్టర్. కానీ, అదే సమయంలో నీ బెస్ట్ ప్రదర్శన బయటకు తీసేందుకు ప్రయత్నిస్తాడు. మైదానంలో అతడి ఎనర్జీ అద్భుతం. మిగతా సారథులు కూడా గొప్పవాళ్లే, కానీ విరాట్‌కి ఉన్న లీడర్‌షిప్ పర్సనాలిటీ ప్రత్యేకమైనది," అంటూ కొనియాడాడు.

తన ఐపీఎల్ కెప్టెన్, టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ గురించి సూర్య స్పెషల్‌గా తెలిపాడు. "రోహిత్ లీడర్‌షిప్‌కి నేను బాగా అడాప్ట్ అయ్యా. ఆయన సహజంగా కూల్‌గా ఉంటాడు. తాను సారథిగా ఉన్నప్పుడు తన చుట్టూ ఉన్నవాళ్లు అందరూ కంఫర్టబుల్‌గా ఉన్నారా లేదా అన్నదానిపై శ్రద్ధ చూపిస్తాడు. యువ క్రికెటర్లతో కలిసి పయనించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. అతడితో ఆడడం వల్ల నేనెన్నో విషయాలు నేర్చుకున్నా," అని సూర్య వివరించాడు.

ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టీ20 సారథిగా, ఆస్ట్రేలియాతో జరగనున్న సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. తాను కలిసి ఆడిన ముగ్గురు మహానుభావుల నుంచి శైలి వేరు అయినా, ప్రతి ఒక్కరిలోంచీ నేర్చుకున్న విలువైన పాఠాలు తనను తీర్చిదిద్దాయన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

# ప్రభ్‌సిమ్రన్ మెరుపు సెంచరీ

## మూడో అనధికార వన్డేలో భారత్-ఏ విజయం.. 2-1తో సిరీస్ కైవసం

కాన్పూర్‌లో ఆదివారం జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో భారత్-ఏ జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ జట్టు 49.1 ఓవర్లలో 316 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా 'ఏ' కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ కేవలం 75 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అనంతరం 317 పరుగుల లక్ష్యాన్ని భారత్-ఏ జట్టు 46 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 68 బంతుల్లో 102 పరుగులు చేశాడు. శ్రేయాస్ అయ్యర్, రియాన్ పరాగ్ చెరో 62 పరుగులు చేశారు.

తొలి మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు 171 పరుగుల తేడాతో విజయం సాధించగా, రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా-ఏ జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 9 వికెట్ల తేడాతో గెలిచింది. వన్డే సిరీస్‌కు ముందు జరిగిన టెస్ట్ సిరీస్‌ను ఇండియా-ఏ 1-0తో గెలుచుకుంది.

**ఆసీస్ ఆటగాళ్లకు అస్వస్థత**

మూడో అనధికారిక వన్డే మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా-ఏ జట్టులో కలకలం రేగింది. జట్టులోని కొందరు ఆటగాళ్లు అస్వస్థతకు గురైయ్యారు. ఈ ఆటగాళ్లకు ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆటగాళ్లు బస చేసిన హోటల్‌లోని ఆహారం నుంచి కొన్ని నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. కందిపప్పు, మటర్ పనీర్, అన్నం, గ్రిల్డ్ చికెన్ వంటి పదార్థాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ ఫుడ్ ఐటమ్స్ అందరికీ వడ్డించబడినా, కేవలం కొందరు ఆటగాళ్లకే సమస్య తలెత్తింది.




ఈ ఘటనపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. "అందరూ ఒకే భోజనం తీసుకున్నా, కేవలం ఇద్దరు నుంచి నలుగురికే అనారోగ్యం రావడం చూస్తే, ఇది హోటల్ భోజనం వల్లే జరిగిందని అనడం కష్టం. వారికి బహుశా వేరే చోట నుంచి ఇన్‌ఫెక్షన్ వచ్చి ఉండొచ్చు," అని తెలిపారు. అంతేకాదు, కాన్పూర్‌లో ఆటగాళ్లకు అవసరమైన సదుపాయాల కొరత ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## భారత్-పాక్ మ్యాచ్‌కు అనూహ్య బ్రేక్..!



మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య కొలంబోలో జరుగుతున్న కీలక మ్యాచ్‌కు అనూహ్యంగా అంతరాయం కలిగింది. కీటకాలు అధికంగా ఉండటం వల్ల భారత ఇన్నింగ్స్ మధ్యలో మ్యాచ్ ను నిలిపివేయాల్సి వచ్చింది.

***కీటకాల కారణంగా ఆట నిలిపివేత***

కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత ఇన్నింగ్స్‌లోని 28వ ఓవర్ సమయంలో అంపైర్లు ఆటను ఆపేశారు. అప్పటికి జెమీమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్ క్రీజులో ఉన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ చేస్తున్న రెండు వైపులా మైదానంపై పెద్ద సంఖ్యలో కీటకాలు ఎగురుతూ కనిపించాయి. ఈ కీటకాల వల్ల ఆటగాళ్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పాకిస్తాన్ బౌలర్ నష్రా సంధు తన టవల్‌తో కీటకాలను పదేపదే తొలగించడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేసి, కీటకాలను తొలగించడానికి చర్యలు తీసుకున్నారు.

***పాక్ కెప్టెన్ ఫాతిమా సనా స్ప్రే***

కీటకాల సమస్యను తగ్గించడానికి పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా స్వయంగా రంగంలోకి దిగింది. ఆమె స్ప్రే బాటిల్ తీసుకుని, గాలిలో కీటకాలపై స్ప్రే చేయడం ప్రారంభించింది. ఈ సమయంలో అంపైర్లు డ్రింక్స్ విరామం ప్రకటించడంతో ఆట నిలిచిపోయినా సమయం వృథా కాలేదు. మొదట స్ప్రే చేసినప్పటికీ కీటకాల బెడద తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్ ను సుమారు 15 నిమిషాల పాటు నిలిపివేశారు. ఆటగాళ్లు, అంపైర్లు మైదానం నుంచి బయటకు వెళ్లారు. స్టేడియం సిబ్బంది పెద్ద ఎత్తున కీటక సంహారక మందులను చల్లారు.

34 ఓవర్లు పూర్తయిన తర్వాత ఆట మళ్లీ ప్రారంభమైనప్పటికీ.. కీటకాల సమస్య పూర్తిగా తగ్గలేదని తెలిసింది. కాగా కొలంబోలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. గత శనివారం కూడా ఇదే కారణంతో ఆస్ట్రేలియా-శ్రీలంక మ్యాచ్ రద్దయింది.

# రికార్డు బుకింగ్స్‌తో దూసుకెళ్తున్న 'కాంతార 1'





రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి ప్రధాన పాత్రలో నటించిన 'కాంతార చాప్టర్ 1'

ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మిస్టిక్ డివోషనల్ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం, పాన్-ఇండియా స్థాయిలో ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద కూడా అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తోంది. ఇటీవలే ఈ చిత్రం బుక్ మై షో వంటి ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌పై 5 మిలియన్ టికెట్ సేల్స్‌ను నమోదు చేసి, కన్నడ సినిమా చరిత్రలో మరో మైలురాయిని సాధించింది.

***థియేటర్‌లో 'పంజుర్లి'.. షాక్ అయిన ప్రేక్షకులు***

అయితే, ఈ సినిమా ప్రభావం కేవలం స్క్రీన్ మీదే కాకుండా, ఆడియెన్స్ అనుభవాల్లోనూ కనిపిస్తోంది. తాజాగా తమిళనాడులోని దిండిగల్‌లో జరిగిన ఓ స్క్రీనింగ్‌లో ఆసక్తికరమైన దృశ్యం వెలుగులోకి వచ్చింది. సినిమా ముగిసిన తర్వాత, ఓ అభిమాని సినిమాలోని మిస్టిక్ క్యారెక్టర్ అయిన 'పంజుర్లి' వేషధారణతో ఆకస్మికంగా థియేటర్‌లో ప్రత్యక్షమవడం అక్కడి ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది. సంప్రదాయ కట్టుబాట్లతో, ఆత్మనిబద్ధతతో చేసిన ఆ పర్ఫార్మెన్స్ అలా వైరల్ కావడం, ఆ వ్యక్తి ఒక సాధారణ అభిమాని మాత్రమేనని తేలడం.. 'కాంతార' సినిమాపై ప్రజల్లో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని చాటుతోంది.

ఈ సినిమాకు అజనీష్ లోకనాథ్ అందించిన నేపథ్య సంగీతం, దానికి హొంబళే ఫిల్మ్స్ వంటి నిర్మాణ సంస్థ మద్దతుగా ఉండటం – సినిమాకు ఆర్టిస్టిక్ వెల్యూ మాత్రమే కాకుండా కమర్షియల్ విజన్‌ను కూడా ఇచ్చాయి. 'కాంతార చాప్టర్ 1' ప్రస్తుతం సినిమా కేవలం వినోదం కాదు, ఒక సాంస్కృతిక అనుభూతి అనే దిశగా భారతీయ సినిమాను మరింత లోతుగా తిరిగి చూడాలనే దిశగా నడిపిస్తున్న సందర్భంలో నిలిచింది.

# 'మాస్ జాతర' నెక్స్ట్ సాంగ్ రెడీ..




మాస్ మహారాజా రవితేజ హీరోగా, యంగ్ ఎనర్జిటిక్ హీరోయిన్ శ్రీలీల జంటగా, దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న మాస్ అండ్ ఎంటర్‌టైనర్ "మాస్ జాతర" ఇప్పుడు బజ్ పీక్ స్టేజ్‌లోకి చేరింది. ఇప్పటికే వచ్చిన టీజర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా ఈ అక్టోబర్ 31న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

ఇదివరకు విడుదలైన రెండు పాటలు సంగీత ప్రియుల్ని ఆకట్టుకున్నాయి. తాజాగా మూడో పాటగా "హుడియో హుడియో" అనే మాస్ నెంబర్‌ను అధికారికంగా అనౌన్స్ చేశారు. రవితేజ – శ్రీలీల డాన్స్ మాంత్రికతతో కూడిన ఈ పాటపై భారీ అంచనాలే నెలకొన్నాయి. ఈ సాంగ్ ప్రోమోను నేటి ఉదయం 11:08 గంటలకు విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం కన్ఫర్మ్ చేసింది.

ఈ చిత్రానికి మాస్ ఆలాపనలలో నైపుణ్యం కలిగిన సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే వచ్చిన పాటల్లో ఆయన ట్యూన్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మరి "హుడియో హుడియో"తో ఇంకెంత మాస్ ఎనర్జీ తెచ్చినాడో చూడాలి.

ఈసారి రవితేజ తన మాస్ స్టైల్‌ను కొత్తగా ప్రెజెంట్ చేయబోతున్నాడని టాక్. డాన్సులు, ఎమోషన్స్, మాస్ మసాలా అన్నీ మిక్స్ అయిన పండుగలా "మాస్ జాతర" ఉండబోతోందని చిత్రయూనిట్ చెబుతోంది.

# సుహాస్ సినిమా షూటింగ్ లో ప్రమాదం !





తమిళ నటుడు సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'మండాడి' షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో తెలుగు నటుడు సుహాస్ ప్రతినాయక పాత్ర పోషిస్తున్నాడు. తమిళంలో సూరి హీరోగా కనిపించనున్న ఈ చిత్రం, తెలుగు డబ్ వర్షన్‌లో సుహాస్ హీరోగా, సూరి విలన్‌గా మారనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చెన్నై సమీపంలోని రామనాథపురం జిల్లా తొండి సముద్రతీరంలో జరుగుతోంది.

అయితే తాజా సమాచారం ప్రకారం, షూటింగ్ సందర్భంగా అక్కడ ఒక అపశృతి చోటుచేసుకుంది. కొన్ని కీలక సన్నివేశాలను సముద్రంలో చిత్రీకరిస్తుండగా, సాంకేతిక బృందం ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు కోటిరూపాయల విలువైన కెమెరాలు, ఇతర ఫిల్మ్ ఈక్విప్‌మెంట్‌తో పాటు, ఇద్దరు వ్యక్తులు కూడా నీట మునిగిపోయారు. అయితే యూనిట్ సభ్యుల వెంటనే స్పందనతో ప్రాణనష్టం తప్పింది.

ప్రమాదం జరిగిన ప్రదేశం తూర్పు తీర ప్రాంతమైన తొండి, సముద్రపు అలలు ఈ పరిణామానికి కారణమైనట్లు ప్రాథమిక సమాచారం. ప్రస్తుతానికి యూనిట్ సేఫ్‌గానే ఉందన్నప్పటికీ, విలువైన పరికరాల నష్టం చిత్రబృందానికి గట్టి ఎదురుదెబ్బగానే చెప్పాలి.

ఇదిలా ఉండగా, ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాణం అందిస్తుండటం ఈ ప్రాజెక్టుకు ఉన్న వెయిట్ ఏంటో చెప్పకనే చెబుతోంది. సముద్రం చుట్టూ తిరిగే కథ, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు సమాచారం.

# 'బాహుబలి ది ఎపిక్' పై క్రేజీ రూమర్..



ఒక సినిమా మార్గాన్ని మార్చగలదు... కానీ ఒక కథా గాథ, ఓ యుగానికి రూపమిస్తే? అదే జరిగింది "బాహుబలి"తో. ప్రభాస్ కెరీర్‌ను, రాజమౌళి విజన్‌ను మాత్రమే కాదు.. భారతీయ సినిమా గమ్యాన్ని కూడా మార్చేసింది ఈ ఫ్రాంచైజీ. ఇప్పుడు, ఈ శక్తివంతమైన కథ మరోసారి "బాహుబలి: ది ఎపిక్" పేరుతో థియేటర్లకు వస్తోంది.

రెండు భాగాలను ఒకే సినిమాగా మలిచిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల గుండెని తాకబోతోంది. కానీ... ఈసారి స్క్రీన్ మీదే కాదు, స్క్రీన్ తరువాత కూడా ఓ సర్‌ప్రైజ్ దాగుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

అవును.. తాజా బజ్ ప్రకారం, పార్ట్ 3 అనౌన్స్‌మెంట్ "బాహుబలి: ది ఎపిక్" స్క్రీనింగ్ ముగిసిన వెంటనే రావచ్చని ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇది నిజమే అయితే, అది కేవలం ఒక అప్డేట్ కాదు – ఓ కల, ఓ ఎదురుచూపు, మరో యుగ ప్రారంభానికి సంకేతం అవుతుంది.

అయితే.. ఆ నిజం తెలుసుకోవాలంటే, ఇంకొద్ది రోజులు ఆగాల్సిందే. అక్టోబర్ 31... మళ్లీ బాహుబలి ప్రపంచంలోకి ప్రవేశించేందుకు తలుపులు తెరుచుకోబోతున్న రోజు!

# 80స్ స్టార్స్ రీ యూనియన్



దక్షిణ భారత సినీ పరిశ్రమలో ప్రతి సంవత్సరం భారీ ఆత్మీయతతో జరిగే "80స్ స్టార్స్ రీయూనియన్" 2025 అక్టోబర్ 4న చెన్నైలో ఘనంగా జరిగింది. మూడు సంవత్సరాల విరామం తర్వాత తిరిగి జరిగిన ఈ సమావేశం, చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, ప్రభు సహా మొత్తం 31 మంది ప్రముఖ 80ల దశకానికి చెందిన స్టార్‌లు స్నేహం, ఐక్యత, ప్రేమను అద్భుతంగా ప్రతిబింబించిన ఈ వేదికగా నిలిచింది. గత సంవత్సరం వర్షాలు, వరదల కారణంగా వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని ఈసారి ప్రముఖ నటులు రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తమ ఇంట్లో హృదయపూర్వకంగా ఆతిథ్యం అందించి మరింత ఆత్మీయతను జోడించారు. లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భాగ్యరాజ్, ఖుష్బూ సుందర్, సుహాసిని మణిరత్నం వంటి సినీ ప్రముఖులు ఈ స్నేహ వేదికను సమన్వయం చేశారు.

తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు హిందీ పరిశ్రమలోని స్టార్‌లూ ఈ రీయూనియన్లో పాల్గొని, నవ్వులు, జ్ఞాపకాలు, అనుభవాలు పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఈ సమావేశంపై సోషల్ మీడియాలో తన ఆనందాన్ని వ్యక్తం చేయగా, సుహాసిని మణిరత్నం "ఇది ఉత్సవం కాదు, ఇది స్నేహం" అని వ్యాఖ్యానించారు. లిస్సీ లక్ష్మి "సంవత్సరాల స్నేహానికి ఒక మద్దతుగా, కృతజ్ఞత తెలిపే వేదిక" అని పేర్కొన్నారు.

ప్రతి ఏడాది జరిగే ఈ 80స్ స్టార్స్ రీయూనియన్ దక్షిణ భారత సినిమా ఇండస్ట్రీలో ఐక్యత, స్నేహం, భిన్నత్వంలో ఏకత్వం అనే విలువలకు చిహ్నంగా మారింది.

ఈ మహాసభలో చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, శరత్కుమార్, రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ, నదియా, సుహాసిని, ఖుష్బూ, ప్రభు, జయరామ్, లత, స్వప్న వంటి లెజెండరీ నటులు పాల్గొని ఈ వేదికను మరింత ఉజ్వలపరిచారు.

అయితే, ఈ రీయూనియన్ కేవలం ఒక సమావేశం మాత్రమే కాకుండా, 80ల దశకానికి చెందిన స్టార్స్ మధ్య మధురమైన బంధానికి నిదర్శనం అయింది. ప్రతీసారి కొత్త సంతాపాలతో కలసి, పాత జ్ఞాపకాల తుమ్మతో, అందరి మనసుల్ని తాకేలా జరగడం ఈ స్నేహ సమావేశ ప్రత్యేకత. మరొకసారి ఈ 80స్ స్టార్స్ రీయూనియన్ పరిశ్రమలో స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.